# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www. tfasnj.org http://www.TeluguJyothi.com March - April 2014




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

సంపుటి: 31 సంచిక: 2

**మార్చి – ఏప్రిల్** 2014

**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Srini Gandi***
*208 Margaret Ct, South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*president@tfas.net*

**Vice-President**
***Guru Alampalli***
*23 Harold Ave*
*Edison, NJ08820*
*(732) 277-8870*
*vicepresident@tfas.net*

**Secretary**
***Uma Makam***
*13 Alexis Lane,*
*Edison, NJ 08820*
*(732) 983-1936*
*secretary@tfas.net*

**Treasurer**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*treasurer@tfas.net*

**Annual Events**
***Sreedevi Jagarlamudi***
*(732) 470-7055*
*events@tfas.net*

**Youth Services**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*youth@tfas.net*

**Membership Services**
***Vamsi Koppuravuri***
*1 Newburgh Drive,*
*Edison, NJ - 08820*
*(732) 429-4421*
*membership@tfas.net*

**IT Services**
***Madhu Rachakulla***
*(913) 220-9172*
*info@tfas.net*

**Community Affairs**
***Madhu Anna***
*(201)674-5477*
*community@tfas.net*

**Advisors**
***Dr. Ramakrishna Seethala***
***Dr.Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**

**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08807 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala** *Production Support*; **Radha Kasinadhuni** *- Essays & Community News;* **Syamaladevi Dasika** *- Stories;* **Dr. Vaidehi Sasidhar** *– Poems.*
**Madhu Anna** *and* **Guru Alampalli** *representing TFAS Board of Trustees.*

## మా మాట

"బాబోయ్ ఇండియా వెళుతున్నారా? జాగ్రత్తండోయ్. నీళ్ళు తాగకండి. తిండి తినకండి. అన్నీ పోల్యుషనే!" అని జాగ్రత్తలు చెప్పేవాళ్ళే. పోనీ పూనుకుని మీరేదయినా చేయ్యరాదా అంటే "ఇంకా నయం. మనవేం చెయ్యగలమండీ. టాటాలో, బిర్లాలో లేకపోతె యునైటెడ్-నేషన్స్ వాళ్ళో ఈపనన్నీ చెయ్యాలిగానీ" అని ఆపసోపాలు పోతాం. మనలాంటి వాళ్ళే ఎంతో మంది మనదేశంలో వాళ్ళవాళ్ళ స్వగ్రామాల్లో, స్థానికుల సహకారంతో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేస్తున్నారు. మారుతున్న దేశపరిస్థితులు, విద్యాధికుల్లో ముఖ్యంగా యువతరంలో తాము కష్టించి సాధిస్తున్నఅభివృద్ధి ఫలాలు పేదవాళ్లకి చేరటం లేదనే తపన , సమాజంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టెలివిజన్ ఛానెళ్ళు బట్టబయలు చేస్తున్న అవినీతి భాగోతాలు ప్రజల్ని ఆలోచనలో పడేస్తున్నాయి. పెరుగుతున్న సామాజిక చైతన్యం సామాజిక సేవకు అనేక కొత్త మార్గాలని తెరుస్తోంది. ఈ విషయంలో అభిరుచి, మంచి అవగాహనతోబాటు అనుభవంవున్న డా. గవరసాన సత్యనారాయణ గారు తమ అనుభవాలతో పాటు "మనం కోరే భారత్"ను సాకారం చేసుకునే అవకాశాల్ని కూడా మనతో పంచుకుంటున్నారు. ఇది చదివి మనకున్న పరిధిలో మనం ఏమి చెయ్యగలమో ఆలోచించండి. మీ ఆలోచనల్ని మాతో పంచుకోండి.

మనలో చాలామందికి ఏదయినా చిన్నకష్టం వస్తే, ప్రపంచంలో అదేదో మనకే వచ్చినట్లు, కర్మని, దేవుణ్ణి , డాక్టర్లని ఆఖరికి మనని కూడా తిట్టుకుంటాం. అలాంటిది తమ ఒక్కగానొక్క కొడుకు మేధకుడని, జీవితాంతం ఇతరుల సాయంతో బ్రతుకాలన్న తలరాతతో పుట్టాడన్న నిజంతెలిస్తే ఆ తల్లితండ్రుల మనస్థితి ఎలా వుంటుందో ఆలోచించండి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా మొక్కవోనిధైర్యంతో, స్వయంకృషితో నలుగుర్నీ కలుపుకుని తన కొడుకు తలరాతని చేతనైనంత దిద్దుకున్న మాతృమూర్తి కథే "నేను నడిచిన దారి". ఈక్రమంలో తనునేర్చుకున్న జీవితపాఠాలని, అనుభవాల్ని మనతో పంచుకుంటున్నారు శ్రీమతి కాశీనాధుని రాధగారు. అంతేకాక తమ స్వగ్రామం చుట్టుపక్కల పల్లెల్లో తమ పిల్లవాడి వంటి వారిని చేరదీసి వారి జీవితాల్ని సరిదిద్దే సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి ఎందఱో పసి పిల్లల జీవితాల్లో వెలుగుల్ని నింపుతున్న కాశీనాధుని దంపతులు అభినందనీయులు.

తమకోసం మాత్రమే బ్రతక్కుండా పక్కవాళ్ళకి కూడా చేతనయిన సహాయంచేసేవాళ్ళు, ఎవరికోసమో ఎదురు చూడకుండా తామే ముందుండి సమాజాన్ని ముందుకి నడిపేవాళ్ళకోసం ఎక్కడో వెతకక్కరలేదు. తరచి చూస్తే మన చుట్టూనే వుంటారు. ఈ "జయ" నామ సంవత్సరంలో మనమందరం కూడా ఈ బాటలో నడవడానికి ప్రయత్నం చేద్దాం. తెలుగు కళా సమితిని, మన స్నేహితుల్ని కూడా మనతో నడిపిద్దాం. మీరేమంటారో మాకు తెలియచేస్తారు కదూ ...


భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక

| | | |
|---|---|---|
| మామాట | | 3 |
| TFAS President's Message | | 5 |
| తెలుగు పాట | డా. వడ్డేపల్లి కృష్ణ | 7 |
| నేను నడిచిన దారి | శ్రీమతి కాశీనాధుని రాధ | 11 |
| సూపరే సూపర్ | శ్రీమతి శ్యామలాదేవి దశిక | 19 |
| అమెరికాలో ... కథా సంకలనాలు | డా. కళ్యాణ్ కుమార్ | 22 |
| మీరు కోరుకున్న భారత్! | డా. గవరసాన సత్యనారాయణ | 32 |
| శ్రీరామ రాజ్యం | డా. వై. వి. రమణ | 36 |
| ఉషస్సుల ఉగాది | మనోహర భోగా | 38 |
| Back To School | Sarayu Cheemalapati | 38 |

కవర్ పేజీ: **"పేరంటానికి రండి .."** ఆర్టిస్ట్: శ్రీ తురగా చలం

*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



**Dear TFAS members, veterans and Well-wishers**:

మీ అందరికీ జయ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

As I write this note, the arrangements for the April 13th Annual Ugadi function are underway with the current EC board and the trustees elect working together. This would be my final note as President of this great organization and I am extremely proud of our board's accomplishments over the past two years. In my personal capacity I have been involved with TFAS for last 17 years as a volunteer, served as an IT Chair, Annual Events Chair and Secretary during various terms. As a part of this journey I had the privilege and opportunity to be part of historic 25th Anniversary celebrations as the cultural chair and the cultural programs that spanned over two days. This has been a great experience that can be applied to any of the new endeavors I take on as I move forward.

I am very proud to be a part of the electoral process as the organization is facing significant changes due to growing membership and changing times. Our goal as a team when we started was to make TFAS a brand name in the TriState area and also expand our community service oriented programs:

I am listing a few of many accomplishments during my tenure below:

- Our team was faced with the challenge of helping Telugus who were rendered homeless and helpless due to a devastating fire in Woodbridge, we raised approximately 2000 dollars and distributed Walmart gift cards to the needy
- We as a team contributed part of the money raised in Deepavali 2012 towards Super Storm Sandy Relief fund
- We started the Women's forum program which was ingurated by Edison Mayor Antonia Ricigliano during Ugadi 2013
- We also helped and supported many with National Organizations such as TANA, NATA, NATS in their health camps, educational seminars, blood drives etc.
- The team in record time created a Deepavali 2012 Souvenir and raised money for the organization
- We conducted and introduced top quality cultural programs such as Nee Kongu Bangaram Ganu
- All the taxes have been filed and are up to date.
- We have increased the vendor ships to new heights under our board


From a state-of-the-organization perspective, I am pleased to report that TFAS is in a very sound financial position and the events paid for themselves and ended with a positive balance during my tenure. This would not have been possible without unconditional support from sponsors, my core supporters and members, my executive board; I thank them all from bottom of my heart.

I also would like to thank our Advisory Board of Damu Gedala Garu, Sunita Kanumuri Garu and Rohini Kumar Vemula Garu for stepping in and helping us conduct TFAS business in a smooth manner. I want to thank my family, my husband Mohan, my two children Prashant and Priya for supporting TFAS with their volunteerism and lending me solid support in this long journey of 17 years in general and last two years in particular and .

I want to state the Bhargava family will continue lending its support to TFAS. As I bid good bye I would like to end with a quote '"We are products of our past, but we don't have to be prisoners of it." This is just to reiterate to all the well-wishers, veterans, founders that the organization needs to go through changes sometimes drastic in order for it to grow and match the times we live in, and bring a new dynamism to our organization.

I wish the new board good luck with their term. Thank you,

Regards,
**Manju Bhargava**
Your outgoing President


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

## అవతరణం (తెలుగు పాట)

డా. వడ్డేపల్లి కృష్ణ

(గత సంచిక తరువాయి) ప్రచురితమైన తెలుగు సాహిత్యాన్ని పరిశోధించి చూస్తే, గురజాడకు ముందు "మేలుకొలుపు" (ఆంధ్ర భారతి 1909 ఫిబ్రవరి) అనే గేయం తప్ప మరొకటి లేదని డా. సి. నారాయణరెడ్డిగారు తమ "ఆధునికాంధ్ర కవిత్వం" అనే సిద్ధాంత గ్రంథం లో తేల్చి చెప్పారు. ( మేలుకొలుపు పాట)

*మేలుకొనుమా భరత పుత్రుడ –*
*మేలుకొనుమా సుజన పుత్రుడ!*
*మేలుకొనుమా సచ్చరిత్రుడా –*
*మేలుకొనుమయ్యా వత్సా! మేలుకో!*
*వేడుకను జాతీయతయను*
*వేగుచుక్క పొడిచెనదిగో...*
*కూడి వందేమాతరమ్మను*
*కుక్కుటములరచెన్ ...!*

అని ముద్రితమైన ప్రతిరెండు పంక్తుల్ని నాలుగు పంక్తులుగా విడగొడితే (3+4 మాత్రల)లో సాగే గురజాడ సృష్టించిన "ముత్యాల సరం" ఏర్పడుతుంది. మొదటి మూడు పంక్తులు 14 మాత్రలు నాలుగవ పంక్తి 9 నుంచి 12 మాత్రల్లో విరిగిపడటం (కుక్కుటములరచెన్) 'ముత్యాలసరం' లక్షణం. ఇట్టి ముత్యాల సరాల్ని గురజాడ రచించగా, "ఆంధ్ర భారతి" 1910 లో ప్రచురించింది. అంటే ఒక సంవత్సరం ముందే "మేలుకొలుపు" పాటగానే గాక "మాలవాండ్ర పాట".

*అందారు పుట్టిరి హిందమ్మ తల్లికి*
*అందారు ఒక్కటై ఉండాలి సక్కంగ*

అంటూ ఖండగతిలో 1909 లోనే 'ఆంధ్రభారతి'లో అచ్చు కావడం విశేషం. కాని దురదృష్టవశాత్తు అవి అజ్ఞాత కర్తృత్వంగా రచయితల పేర్లు లేకుండానే వెలువడటం శోచనీయం. కాబట్టి గురజాడ రచించిన ముత్యాల సరాలే మనకు తెలుగు ప్రథమ గేయాలుగా లభ్యమయ్యాయి. గురజాడ 'ముత్యాల సరాల' కు పైన పేర్కొన్న 'మేలుకొలుపు పాట'నే మాతృకగా పేర్కొనవచ్చు. అసలు విషయా నికి వస్తే ఈ ముత్యాల సరాలకు

*గుమ్మడేడే గోపిదేవీ?*
*గుమ్మడేడే కన్న తల్లీ?*
*గుమ్మడిని పొడ చూపగదవే*
*మాయమ్మ గోపెమ్మా ?*

అనే జానపదం కన్నతల్లిగా కనిపిస్తుంది. గురజాడ సూచించిన అవే మాత్రల్లో నిలుస్తుంది. కాని జానపదం కూడా అజ్ఞాత కర్తృత్వమే. అందుకే -

*గుత్తునా ముత్యాల సరములు*
*కూర్పుకొని తేటైన మాటల*
*కొత్తపాతల మేలు కలయిక*
*క్రొమ్మెరుంగులు చిమ్మగా..*

అంటూ గురజాడ రచించిన 'ముత్యాల సరాలే' మనకు తొలి తెలుగు(1910) ప్రచురిత గేయాలుగా నిలిచాయి. పద్యం రాజ్యమేలుతున్న తరుణంలో దేశీయఛందస్సును చేపట్టి గేయంలో అందులో వ్యావహారిక భాషలో సామాజిక స్పృహతో రచన చేసిన సాహసిగా గురజాడయే ముందుగా కనిపిస్తారు పద్యం మీది తిరుగుబాటుతో నవ్యత కోసం పాటు పడుతూ గురజాడ ముత్యాల సరాలు కూర్చినా చరణాంతాల్లో 'యవని విలసిల్లున్' లాంటి పొల్లు హల్లుల్నే ప్రయోగించి, పద్య మార్గాన్నే అనుసరించారని చెప్పాలి. గాన యోగ్యం కాని పొల్లు హల్లుల్ని కూడ పరిహరిస్తే గేయం మరీ కర్ణపేయం కాగలదు. ఉదాహరణకు అదే 'అవని విలసిల్లున్' పదా న్ని 'అవని విలసిల్లూ'గా మార్చినా మాత్రలు తగ్గవు అర్థం మారదు. పైగా చివరలో రాగాన్ని లాగే అవకాశమూ కలుగు తుంది. మొత్తానికి గురజాడ రచించిన ముత్యాలసరాల్ని (గేయాల్ని) నిశితంగా పరిశీలించి చూస్తే అచ్చమైన తెలుగు గీతం గా 'దేశభక్తి ' గేయం కనిపిస్తుంది.

*దేశమును ప్రేమించుమన్నా*
*మంచియన్నది పెంచుమన్నా*
*వొట్టి మాటలు కట్టిపెట్టోయ్*
*గట్టిమేల్ తలపెట్టవోయ్*
... ... ... ... ... ...
*సొంత లాభం కొంత మానుకు*




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.

AILA



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

**WWW.JANETHALAW.COM**

*పొరుగు వాడికి తోడుపడవోయ్!*

*దేశమంటే మట్టి కాదోయ్!*

*దేశమంటే మనుషులోయ్!*

అంటూ సాగిపోయిన ఈ 'దేశభక్తి' గీతం కృష్ణాపత్రికలో (8/9/1913) లో ప్రచురితమైనా 1910లో రచించబడింది. ఈ గేయంలో పల్లవి, చరణాల గేయత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తున్న కారణాన ఇది గీతంగానే నిలుస్తుంది. దేశభక్తిని ప్రబోధిస్తుంది. భక్తిగీతాలు, దేశ భక్తిగీతాలు,ప్రణయగీతాలు, ప్రకృతిగీతాలు 'లలితగీతాల' కోవలోకే వస్తాయి. కాబట్టి పైన పేర్కొన్న గురజాడ 'దేశభక్తి' గీతాన్నే ప్రథమ లలిత గీత అవతారికగా పరిగణించాలి.

**లలితగీతాలు:**

మొదట్లో ఆకాశవాణి ద్వారా 'లలిత సంగీతం'లో ప్రసారమైన భావ గీతాలు 'లలితగీతాలు'గా వ్యాప్తి గాంచాయి. అసలు 'లలిత సంగీతం' మొదట 'రవీంద్ర సంగీతం'గా, హిందీలో 'సుగమ సంగీతం'గా ఆ తరవాత 'గీతావళి' గా ప్రసారమై క్రమక్రమంగా మార్పు చెంది, 1954 నుంచి 'లలిత సంగీతం'గా ఆకాశవాణి వేదికగా స్థిరపడింది. మొట్టమొదట ఆకాశవాణి మద్రాస్ కేంద్రంద్వారా (16-6-1938)లో భావగీతాలు అనేవి నాటకాలు - సంగీత రూపకాలు మొదలైన ప్రక్రియల్లో మిళితమై ప్రసారమయ్యేవి. వీటి గురించి తర్వాత వివరిస్తాను. ప్రచురితమైన గీతాల్లో గురజాడ తరవాత రాయప్రోలు రచనలే దృష్టికి వస్తాయి. రాయప్రోలు తొలికృతి 'లలిత' 1909 లో, మలికృతి 'తృణ కంకణం' 1913లో వెలువడినా అవి పద్యకావ్యాలే! 1916లో 'ఆంధ్రావళి' పేరుతో వెలువడిన సంపుటిలో రాయప్రోలు రచించిన 'జన్మభూమి' గేయాన్ని పరిశీలిద్దాం.

*ఏ దేశమేగినా ఎందుకాలిడినా*

*ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన*

*పొగడరా నీ తల్లి భూమి భారతిని*

*నిలపరా నీజాతి నిండు గౌరవము*

*ఏపూర్వ పుణ్యమో ఏ యోగబలమొ*

*జనియించినాడవీ స్వర్గఖండమున*

*ఏ మంచి పూవులన్ ప్రేమించినావో*

*నిను మోచె ఈ తల్లి కనకగర్భమున*

అంటూ సాగిపోయే యీ రచనను నిశితంగా పరిశీలిస్తే ఇది గేయం కాదని, వరసగా 3 ఇంద్ర గణాలు, 1 సూర్యగణంతో నడిచే ప్రాస నియమం లేని 'మంజరీ ద్విపద'గా తెలిసిపోతుంది. ఉప జాతుల్లోని ద్విపద, మంజరీ - ద్విపద గానయోగ్యాలు కావడంతో గాయనీ గాయకులు గేయాలుగా (చివరి సూర్య గణాంకాలను దీర్ఘాలు చేసి) ఖండగతిలో రాగయుక్తంగా పాడుకుంటున్నారు. అంతే తప్ప ఈ మంజరీ ద్విపద గేయం (గీతం) కాదు కానీ రాయప్రోలు రచించిన-

*శ్రీలు పొంగిన జీవగడ్డయి*

*పాలు పారిన భాగ్య సీమయి*

*వ్రాలినది ఈ భరత ఖండము*

*భక్తి పాడర తమ్ముడా!*

*లోకమంతట కాక పెట్టిన*

*కాకతీయుల కదన పాండితి*

*చీకి పోవని చేవ పదముల*

*చేర్చి పాడర తమ్ముడా...!...*

అనే 'తమ్ముడా!' అనే ముత్యాలసరాన్ని మాత్రం గేయంగా గుర్తించాలి. కాని ఇది 1916 నాటిరచన కాబట్టి, గురజాడ 'దేశభక్తి ' గీతంతోనే (1910) "లలితగీత" అవతరణ జరిగినట్లుగా భావించాలి.

**లలితగీత నిర్వచనం :**

స్థూలంగా "తాళం - లయ తప్పకుండా, రాగయుక్తంగా పాడగలిగే పల్లవి - చరణాలతో కూడిన ప్రతి భావగీతం ఒక లలిత గీతం" - అని నా "తెలుగులో లలిత గీతాలు"- అనే సిద్ధాంత గ్రంథంలో లలిత గీత నిర్వచనం చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రథమ లలిత సంగీత ప్రయోక్త బాలాంత్రపు రజనీ కాంతారావు మరియు తొలి సినీ లలిత సంగీత దర్శక గాయకులు సాలూరి రాజేశ్వర రావు, విఖ్యాత విమర్శకులు ఆరుద్రగారినీ సంప్రదించి, ఒక నిర్ణయాన్ని - నిర్వచనాన్ని రూపొందించడం జరిగింది. 'లయ' సహజ సిద్ధమైనది, తాళం తద్వారా వర్ధిల్లినది.

**శాస్త్రీయ సంగీతం - లలిత సంగీతం :**

రాగ నిర్దేశితమై సశాస్త్రీయ పద్ధతిలో స్వర సహిత రాగయుక్తంగా ఆలపించేది 'శాస్త్రీయ సంగీతమైతే బాణీలతో సరళమైన (భావ

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

## *Internal Medicine Group*

**Board Certified**
Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277




**Learn car Driving**
**By Certified & Professional Instructor**
☎ CALL (732) 429-2323 teachmedriving@gmail.com
**Free Pickup and Drop off**

Edison/Plainsboro, NJ


గీతాన్ని ) సాహిత్యాన్ని భావయుక్తంగా గానం చేసేది "లలిత సంగీత" మని సాలూరి రాజేశ్వరరావు గారు తమ 'ఇంటర్వ్యూ' లో వివరించారు("సితార" 7/25/1999). ఉదాహరణకు త్యాగరాయ విరచితమైన 'ఎందరో మహానుభవులు' అనే కృతిని నిర్దేశితమైన 'శ్రీరాగం'లో పాడితేనే ఆదరిస్తారు - ఆనందంగా ఆలకిస్తారు. అలా కాకుండా భావగీతాన్ని 'లలితసంగీతం' ఎందరెందరో ఎన్నెన్నో రాగాల్లో కూడా పాడుకునే వీలున్నది. అయితే రచయిత గీత ఆత్మ నెరిగి ఏ తాళానికి శ్రావ్యంగా సరిపోతుందో ఆ తాళంలో పాడితేనే పది కాలాల పాటు నిలిచి పోతుంది.

ఉదాహరణకు దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన –

*రామచరణం ! రామచరణం ! మాకు శరణం!*
*మాకు చాలును మౌని మస్తక భూషణం,*
*శ్రీరామ చరణం!*

అనే గీతాన్ని మిశ్రజాతి (రామచరణం) ఏక తాళంలో సవ్యంగా (3) (4)

*రామ + చరణం! రామ + చరణం!*
*రామ + చరణం! మాకు + శరణం*

అంటూ పాడుకోవడానికి వీలున్నట్లుగా స్పష్టంగా తెలుస్తోంది. కాని సంగీతజ్ఞులు అదే పల్లవిని ఖండ జాతి రూపక తాళం లో –

*రా+మ చరణం ! రా...మ చరణం*
*రా + మ చరణం ! మా..కు శరణం*

అని కూడ పాడుకునే వీలున్నది. కాని ఇలా పాడితే పదాలు ముక్కలు ముక్కలై పోతాయి. అందుకే అనుగుణమైన బాణీని ఎంచుకొని శ్రావ్యమైన రాగంతో ఎలుగెత్తితేనే ఏగీతమైనా జనాదరణ పొందుతుందనడానికి అనేక సార్లు 'ఆకాశవాణి'లో ప్రసారమైన పై గీతమే ప్రత్యక్ష సాక్ష్యం. ఇలా లలితగీత అవతరణకు గురజాడ ఆద్యుడైతే పరిపూర్ణ వికాసానికి దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనలు తోడైనట్లు గా తోస్తాయి! అంతేకాకుండాకృష్ణ శాస్త్రి సమకాలీనుడు సన్మిత్రుడు బసవరాజు అప్పారావు గీతాలు లలితగీత వికాసానికి మేటి బాటలు వేసినట్లుగా రూఢి అవుతాయి. అవి ఎలాగో 'లలిత గీత వికాసం' లో చర్చిద్దాం.

(తరువాయి వచ్చే సంచికలో)

## నేను నడిచిన దారి

శ్రీమతి కాశీనాధుని రాధ (డోవర్, న్యూజెర్సీ)

ఇది నా గురించిన, మా అబ్బాయి గురించిన కథ. మానసిక ఇబ్బందులుగల అబ్బాయిని పెంచుతున్న "***తల్లిగా నా భావాలు***". ఈ కథ చెప్పడం అంత సులువైన పనికాదు. ఎందుకంటే ఈ విషయం మనసుకి సంబంధించినది కాదు హృదయానికి సంబంధించినది. మనసులో ఉన్నది మాటల్లో చెప్పచ్చుగాని, హృదయంలో ఉన్నది చెప్పటానికి మాటలు లేవు, ఉన్నా చాలవు. అయినా నాకు చేతనైనంత వరకు నా అనుభవంలో నేర్చుకున్నది చెప్పటానికి ప్రయత్నిస్తాను. ఇందులో నేను చెప్పబోయే విషయాలు "బ్రెయిన్ డెవెలప్ మెంట్"సరిగ్గా లేనికారణంగా లోకంలో నలుగురిలా బ్రతకటానికి అవకాశం లేని "పిల్లల" తల్లులకి, తండ్రులకి ఉపయోగపడతాయని చెప్పేంత సాహసం నాకు లేదు కాని, ఇది చదివేక ... "***మా బోటి వాళ్ళు ఇంకా ఉన్నారు. ఈ పోరాటం మేము ఒంటరిగా చెయ్యడం లేదు***" అన్న ధైర్యం చదివిన వారిలో ఒకరిద్దరికి కలిగినా చాలు అనుకుంటున్నాను. ఇక తక్కిన చదువరులందరికి ఈ విషయాలు అవసరం లేక పోయినా

మరొకళ్ళ జీవితానుభవాలని తెలుసుకోవడం వల్ల నష్టం లేదుకదా అని నా భావన.

ఇలాంటి కధ ఎప్పుడు, ఎలా మొదలవుతుందో నిజంగా ఎవరికీ తెలియదు. మా అబ్బాయి పుట్టుకకి నేను హాస్పిటల్ లో ఉండగా గర్భంలో ఉన్న పిల్లవాడికి ఆక్సిజన్ అందక గుండె చాలా బలహీనంగా కొట్టుకుంటోంది వెంటనే ఆపరేషన్ (సిజేరియన్) చెయ్యాలి, అన్న మాటలతో మొదలయింది. సరే ఆ గండం నుంచి బయటపడ్డాం పిల్లవాడు చూడముచ్చటగా ఆరోగ్యంగా కనబడు తున్నాడు. ఇంకే వుంది కధ సుఖాంతం అయింది కదా అను కున్నాము. కాని మా అబ్బాయికి నాలుగో ఏడు వస్తుండగా తెలిసింది. మా బ్రతుకుపుస్తకం లో ముందు రాబోయే పేజీలలో ఉన్నవన్నీ అంతులేని చిక్కుప్రశ్నలేననీ, వాటికి జవాబులు మేమే రాసుకోవాలని.

చిత్రం ఏమిటంటే ఇలాంటి పిల్లలకి మానసికాభివృద్ధి లేకపోవటంతో బాటు శారీరకమైన పెరుగుదలకి సంబంధించిన విషయాల్లో కూడా రకరకాల అవాంతరాలు, సమస్యలు కన బడుతూనే ఉంటాయి. అవి ఒక్కొక్కళ్ళకి ఒక్కో స్థాయిలో ఉంటా యి. వీటికి తోడూ “హైపర్ యాక్టివిటీ” అంటే ఒక చోట స్థిరంగా ఉండలేక పోవటం, ఒకటి, రెండు నిముషాలు కూడా ఏకాగ్రత లేకపోవటం, ఆడుకోవటం అంటే కనీసం బొమ్మలతో నైనా కూడా తెలియకపోవటం. తినడానికి ఫలానాది ఫలానా టైములో కావా లని ఏదో ఒక రకంగా అడగటం గాని తెలియదు. అన్నిటి కంటే కష్టం అయినది, ప్రమాదం అంటే ఏమిటో తెలియకుండా, ఎక్కడ పడితే అక్కడ ఉదాహరణకి కార్లు అతి వేగంగా పోతున్న రోడ్ల మీద కూడా, ఉన్నట్టుండి, అతివేగంగా, ఒళ్ళు తెలియకుండా పరుగెత్తడం. రాత్రి పగలు కూడా నిద్రపోకపోవడం, వీళ్ళ నిద్ర రోజుకి ఇరవై గంటల్లో ఓ ఐదో లేదా ఆరు గంటలు కంటే ఉండదు. మరొకటి “అబ్సెసివ్ కంపల్సివ్ డిస్ ఆర్డర్” అర్ధం పర్ధం లేకుండా తలుపు ముయ్యటం, తియ్యటం, తను బయటికి గాని, లోపలి గాని వెళ్ళ వలసివచ్చినప్పుడు మరొకరు తలుపుతీస్తే, తను వెళ్ళి ఆ తలుపు నిమూసి మళ్ళీతెరవటం, అలా వీలుకాకపోతే పేచి పెట్టి, కింద పడి దొర్లడం లాంటివి.ఈ ఇబ్బందుల్లో చిన్నవి అంటూ ఏమీ ఉండవు. ఇలా రాసుకుంటూ పోతే ఒక పాతిక పేజీలు దానికే సరిపోతాయి. అవన్నీ నేను మా అబ్బాయిలో చూసినవి మాత్రమే అవుతాయి. ఇంకా నాకు తెలిసిన పిల్లందరి గురించి రాస్తే మరో వంద పేజీలు అవుతుంది.

మా వాడికి నాలుగు ఏళ్ళప్పుడు రెండుచేతులా డబ్బు పుచ్చుకునే “న్యూరాలజిస్ట్” ఎన్నో రకాల పరీక్షలు చేసి మీ వాడికేదో పేరు తెలియని మానసిక రుగ్మత ఉందన్న కబురు చెప్పేడు. కొంత పెద్దయ్యేక “ఆటిజం(Autism)” కొంతవరకు ఉందన్నారు(autism spectrum disorder) మరి కొందరు డాక్టర్లు. ఇది విని ఏ తల్లిదండ్రులు మాత్రం ఎలా ఫీలవుతారు? ప్రపంచాన్ని, చుట్టుపక్కల సుఖంగా ఉన్న వాళ్ళని, వీలయితే ఆ దేవుణ్నికూడా మూడో కన్నుంటే భస్మం చేసేయ్యాలనుకుంటారు. నేను కూడా అలాగే అనుకున్నాను. నాకు జరిగిన అన్యాయం ప్రపంచంలో ఎవ్వరికీ జరగలేదనుకున్నాను. నా యింటి నాలుగు గోడల మధ్య ఉన్నది, నా కుటుంబమే ప్రపంచం అనుకుంటున్న అవివేకపు రోజులవి.

మరో రెండు నెలలు కళ్ళల్లో నీళ్ళ స్టాకు అయిపోయేదాకా ఏడ్చేసాను. తరవాత “***నేను చెయ్యాల్సిన పనిని దేవుడికో దెయ్యా***


**With Compliments from:**

Cosmic

Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901

Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

***నికో అప్పచెప్పుతున్నా నేమిటి? అని, రాబోయే పేజీలలో ఉన్న అక్షరాలని ఎంతవరకు వీలయితే అంతవరకు, ఎంత కష్టం అయినా మార్చి తిరగరాయాలని***" గట్టిగా నిర్ణయించుకున్నాను.జీవితంలో మనం అనుకున్నది సాధించటానికి మనం కష్ట పడాలి, పడతాం, ఇలాంటి విషయంలో కాక పోతే మరొక విషయంలో. అది సహజం. ఇది నేను ప్రపంచానికి చేసిన ఉపకారం కాదు కాబట్టి, దాన్ని గురించి పెద్దగా మాట్లాడుకోవలసిన అవసరం ఏమిలేదు. కింద చెప్పబోయే విషయాలు ఎవరికీ నేను ఇస్తున్న సలహాలు కాదు. నేను నా అనుభవంలో నేర్చుకున్న విషయాలు మాత్రమే. వీటిని సలహాలుగా గ్రహించేవారికి ముందుగానే నాధన్యవాదాలని తెలియ జేసు కుంటున్నాను.

మన సంతానానికి ఒక సమస్య లేదా ఇబ్బంది ఉందని గుర్తించడం అన్నిటికంటే ముఖ్యం అయినది. దీన్ని గురించి చిన్న తనం పడడం, ఇది మనమో, మనపిల్లలో చేసిన కర్మ, లేదా ప్రారబ్ధం అనుకోవడం, సాధ్యమైనంత వరకు ఇతరులకి తెలియ కుండా దాచాలి అనుకోవడం - ఇవన్నీ తప్పు అని గ్రహించాలి. మనకి సమస్య అంటూ ఉందని మనమే ఒప్పుకోక పోతే, మన పిల్లలకి ఎలా సహాయంచెయ్యగలం? మనం చెయ్యకపోతే మరెవరు చేస్తారు? "ఈ సమస్యని గురించి ఏమీ చెయ్యకుండా ఊరుకోవడమే" నిజానికి అవమాన పడవలసిన విషయం. చిన్నతనం పడవలసిన విషయం.

ఇది శరీరానికి వచ్చే జబ్బో, జ్వరమోలాంటిదే అని, దీనికి కూడ డయగ్నోసిస్ లు, పేర్లే కాకుండా, కొన్ని కొన్ని థెరపీలు, వైద్యాల వంటివి కూడా ఉన్నాయని తెలుకోవడం ముఖ్యం. అవి ఎలాంటివో, ఎక్కడ దొరుకుతాయో , కనుక్కోవలసిన బాద్యత మన మీద ఉంది. మనం బ్రతికి ఉన్నంతకాలం చూస్తాం. కాని మన తరువాత వీళ్ళ సంగతి ఏమవుతుంది? అన్నదమ్ములు గాని, అప్పచెల్లెళ్ళుగాని, సహాయం చెయ్యాలంటే, కనీసం వీళ్ళు కొంతవరకు తమ పనులు తాము చేసుకునే స్తోమత కల్పించాలి - ఇది తల్లిదండ్రుల బాధ్యత.

పిల్లలు కొంత పెద్దయితే, ఇదంతా నయం అయిపోతుంది అన్నభ్రమతో ముందుగా ప్రయత్నం చెయ్యక పోవడం పొరపాటు. ఎంత చిన్నవయసునుంచి ఈ ప్రయత్నాలు మొదలు పెడితే అంత మంచిది. యూరప్ లో కొన్ని కొన్ని విషయాల్లో నాలుగైదు నెలల


This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*


WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE
Yes, WE ARE GROWING
Yes, WE ARE HIRING
Even in this economy
To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today
Thevan Theivakumar, CLF®
Sr. PARTNER, New Jersey Sales Office
(732) 744-3763
ntheivakuma@ft.newyorklife.com
www.ThevanTheivakumar.com
EOE.M/F/D/V
WE STAND STRONG
JOIN OUR TEAM
NEW YORK LIFE
The Company You Keep®
New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

వయసునుంచి థెరపి లాంటివి మొదలు పెడతారట. డాక్టర్లని అడగటం, తెలిసినవాళ్ళతో ఈ సమస్యగురించి మాట్లాడటం ముఖ్యం. వాళ్ళ ద్వారా మనకి ఉపయోగపడే "ఇన్ ఫర్మేషన్" తెలుసుకునే అవకాశం ఉంది.

మన పిల్లలకి సహాయపడే స్కూళ్ళు ఉన్నాయని తెలుసుకుని అందులో చేర్చటం మాత్రంతో సరిపోదు. ఈ స్కూలులో పిల్లలే కాదు, మనం కూడా నేర్చుకోవాలి. వాటిని ఇంటిదగ్గర కూడా పాటించాలి. ఇలాంటి పిల్లలకి, వాళ్ళ తల్లిదండ్రులకి, జీవితంలో ఆదివారాలు, సెలవులు ఉండవు. మన ట్రైనింగు 24 గంటలు, 365 రోజులు సాగాల్సిందే.

ఇవన్నీ చేసేక ఈ సమస్య అంతా తుడిచిపెట్టినట్టు పోతుందా అంటే ... పోదు మరి. కొంత మందిలో అభివృద్ధి, మార్పు ఎక్కువ శాతంలో రావచ్చు, మరికొంత మందిలో అంత మార్పు లేక పోవచ్చు. కాని మెరుగు పడటం అన్నది మాత్రం ఖాయం. ఈ మార్పు వల్ల భవిష్యత్తులో ఈ పిల్లలకి, వాళ్ళని చూసే వాళ్లకి, బ్రతుకు కాస్త సులువు అవుతుంది.

ఇలాంటి పిల్లలని పెంచటం సుళువైన పనేం కాదు. అయినా తల్లిదండ్రులుగా ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసాన్ని మనం పెంపొందించుకోవడమే కాకుండా, మన పిల్లలకి కూడా నేర్పాలి. ఒక్కొకసారి ప్రాణం విసిగిపోయి, మనకి విసుగు, కోపం వచ్చినప్పుడు, వాళ్ళని, చేతకాని వాళ్లనో, బుద్ధిమాలిన వాళ్లనో, దెప్పి పొడిచినట్టుగా మాట్లాడటం సాధ్యమైనంత వరకు చెయ్యకూడదు. (సాధ్యమైనంత అని ఎందుకంటున్నానంటే ఇది చెప్పటం తేలికైనా, ఆచరణలో పెట్టటం అంట తేలిక కాదు). ఇది ఉద్దేశ్యపుర్వకంగా (intentional) మనం చెయ్యకపోయినా, మీరు నమ్మండి, నమ్మకపోండి, ఈ పిల్లలకి కూడా తల్లిదండ్రులకి తమ మీద చిన్నచూపు అన్నది చిటికలో అర్ధం అవుతుంది. ఇది వాళ్ళ పెరుగుదలకి పెద్ద దెబ్బ.

***ప్రతినిముషం అవతలివాళ్ళు మన గురించి ఏమనుకుంటున్నారు అని ఆలోచిస్తూ మన టైము వ్యర్ధం చేసుకోకూడదు.*** మొదట్లో చాలా కష్టంగా ఉన్నా, ఈ లక్షణం అలవరుచుకోవడం అసాధ్యం మాత్రం కాదు. అవతలి వాళ్ళు మన పట్ల చూపిస్తున్న మానావమానాలు మనం ఉన్న స్థితిని బాగుపరచలేవు, ఓగు పరచలేవు. మన కర్తవ్యం, మన గమ్యం మనకి ముఖ్యంగాని ఇతరులు ఏమనుకుంటున్నారు అన్నది అనవసరం.

థెరపిష్టులు,డాక్టర్లు, స్నేహితులు, బంధువులు వీళ్ళలో ఎవరు చెప్పిన విషయం అయినా, అభిప్రాయం అయినా, విని వాటి మంచిచెడ్డలు మనకుగా ఆలోచించుకోవాలి. అంతేగాని వాడికేంతెలియదు, వీడికేం తెలుసు అని కొట్టిపారెయ్యకూడదు. ఇలాంటి పిల్లలని పెంచటానికి మనకి అన్నిరకాల సహాయం అవసరమే.

మానసిక ఇబ్బందులు ఉన్న పిల్లలు ఉన్నారని దిగులు పడి, బెంగపెట్టుకుని ప్రయోజనం ఏమీ ఉండదు. మనం ధైర్యంగా, ఆరోగ్యంగా, బలంగా మహావృక్షంలా ఉంటే మన నీడన వాళ్ళు సేద తీరుతారు. తెలియకుండానే మన ధైర్యగుణం వాళ్ళకి కూడా వస్తుంది. అన్నీవచ్చి, అన్నీతెలిసిన, మనజీవితమే మనకు కష్టంగా తోస్తే, ఏవీ తెలియని ఈ పిల్లలకి జీవితం ఎంతకష్టమో ఆలోచిందండి.

"ఇంకేమైనా చెప్పదలుచుకున్నావా?"అంటే .. బోలెడన్ని ఉన్నాయి. కాని మిమ్మల్ని విసిగించకుండా ఇంతటితో వదిలేస్తాను. అందరికి ఇన్ని సలహాలు పారేస్తున్నావు, మరి నీ కథేమైంది అని అనుకుంటున్నారా? ఈ కథకి మొదలు చెప్పడం ఎలా కష్టమో ముగింపు చెప్పడం కూడా అంతే కష్టం. మా వాడికి ఇప్పుడు 26 ఏళ్ళు. మా అబ్బాయిని పెరుగుతూ ఉండగా నాలో వచ్చిన మార్పు – నా ప్రపంచ పరిధి పెద్దదైంది. నా చుట్టుపక్కల ఇలాంటి బాధల్లో ఉన్న వాళ్ళని చూసినప్పుడు బాధపడటం మాత్రమే కాదు, నేను ఎంత అదృష్టవంతురాలినో, మా అబ్బాయి ఎంత అదృష్టవంతుడో గ్రహించేను. ***అదృష్టం అన్నది "కంపారిటివ్ డిగ్రీ " లో మాత్రమే ఉంటుందన్న విషయం బాగా అర్ధం అయింది.***

పన్నెండేళ్లదాకా పూర్తిగా ఒక వాక్యాన్ని కూడా మాట్లాడలేకపోయిన మా అబ్బాయి, ఈ రోజు సాధ్యమైనంత వరకు చిన్న చిన్నప్రశ్నలకి జవాబు చెప్పగలడు, కొన్నిసార్లు చిన్న సంభాషణలు కూడా చేయగలడు. ఎక్కడికి వెళ్ళినా మొహమాటం లేకుండా, ధైర్యంగా వెళ్ళి తనకి కావలసినది అడగడం, విషయం కనుక్కోవడం చేయగలడు. ఈ విషయంలో భాషకి సంబంధించిన నేర్పు తనలో ఎమీ లేదు. నిజానికి పెద్దగా మాట్లాడలేడు. కాని పని సాధించుకునే పట్టుదల ఉంది. అంతా పూర్తిగా అర్ధం కాక



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
**and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

పోయినా, కొంతవరకు చదవగలడు. షాపు ముందు కారు ఆపితే దిగి వెళ్ళి నాలుగైదు వస్తువులు కొనితేగలడు. సరిగా చిల్లర వెనక్కి తేకపోవటం తప్పించి పెద్దగా నష్టం ఏమీ ఉండదు. తెలిసిన బ్యాంక్ కి వెళ్ళి చిన్న పనులు చేసుకోగలడు. గుర్రపుస్వారీ, ఈత కొట్టడం,రాక్ క్లైంబింగ్, కరాటే, బాస్కెట్ బాల్ ఆడటం వంటివి తనకు తగ్గ స్థాయిలో చేస్తాడు. పోటీలలో పాల్గొంటాడు. 1998 నుంచి 2014 దాకా ఏడు సార్లు ఇండియా ప్రయాణం చేశాడు. ఇండియాలో మూడుపెళ్ళిళ్ళకు తోడపెళ్లికొడుకుగా కూర్చున్నాడు. కిందటి ఏడాది అక్క పెళ్ళిచేసుకోవడం బాగా అర్ధం అయింది. పెళ్ళిలో చాతనయినంత వరకు తన బాధ్యతని చక్కగా నిర్వహించాడు. మనుషులంటే అభిమానం ఉంది. తెలిసినంత వరకు అవతలి వాళ్లకు సాయం చేద్దామనుకుంటాడు.

ప్రత్యేక తరగతులలో ఉండి మాఅబ్బాయి హైస్కూలు పూర్తిచేసేడు. అంటే చదువు వచ్చునని అర్ధం కాదు. వాడి స్థాయిలో వాడికి చేతనయినంత వరకు స్కూలులో నేర్చుకున్నాడు. ప్రస్తుతం మరొక ప్రోగ్రామ్ కి వెళుతున్నాడు. ఇక్కడ ఇతరుల మీద ఎక్కువగా ఆధార పడకుండా తమపనులు తాము చేసుకోవడం లాంటివి సరుకులు కొనడం, వంటయింట్లో పరికరాలని ఉపయోగించటం, ఇల్లు శుభ్రం చేసుకోవటం నేర్పుతారు. కొద్దిగా ఒక వృత్తివిద్య లాంటివి నేర్చుకోవడానికి కొంత అవకాశం కల్పించడం జరుగుతుంది. ఇక్కడికి బస్సుమీద మేము ఎక్కిస్తే వెళ్ళి వస్తాడు. ఇవన్నీ మేము సాధించిన ఘనకార్యాలు అని చెప్పటం లేదు. ఓపిగ్గా ఏళ్ళతరబడి పడిన మన శ్రమకు కొంత ఫలితం ఉంటుంది అని మీకు ప్రోత్సాహాన్ని ఇవ్వటానికి, మీలో ఉత్సాహాన్ని కలిగించటానికి చెబుతున్నాను.

కాని ఇప్పటికీ, మాఅబ్బాయికి ఈ టైముకి ఇది చెయ్యాలని జ్ఞాపకం పెట్టుకోవటం తెలియదు, అసలు ఆ దృష్టి ఉండదు. ప్రపంచంలో చెడు ఉంటుందని బొత్తిగా తెలియదు. అందరు తన స్నేహితులే అనుకుంటాడు. చాలా సార్లు ఇది ప్రమాదకరమైన విషయం. తను చేసే పనులకి పర్యవసానం ఏమిటో అంత బాగా అర్ధం కాదు. ప్రతిరోజు ఎవరైనా లేపి, "వేళైపోతోంది స్నానం చెయ్యి, బట్టలు వేసుకో, తయారవు" అని చెప్పాలి. అయ్యేదాకా ఆ చుట్టు పక్కలే ఉండాలి. చాలాసార్లు సహాయం కూడా చెయ్యాలి. కొన్నిసార్లు పరిస్థితులు, పరిసరాలు అర్ధం కాకపోతే చికాకు పడతాడు, చిన్న పిల్లలలా పేచీలు పెడతాడు.

ఇంతటితో కధ అయిపోయిందా అంటే.. లేదు. మరి ఇంకెన్ని అవరోధాలు వస్తాయో?ఎలాంటి చికాకులు పడతామో తెలియదు. కాని ఎప్పుడూ అన్నిటికి సిద్ధమే మరి. ఇదంతా నేను ఒక్కదాన్నే చేయలేదు. మావారు సాంబశివరావు, మా అమ్మాయి మాధవి, నేను, గత పదేళ్లుగా మాచెల్లి కృష్ణవేణి, టీచర్లు అంతా ఒక్క కుటుంబంలా పనిచేసాము, చేస్తున్నాము. ఇక మా బంధువులు, మిత్రులు అందరి సపోర్టు మాకు ఎప్పుడూ ఉంది. ప్రపంచంలో ప్రతివ్యక్తికి తన జీవితం తాను జీవించక తప్పదు. తల్లిగా నాజీవితం నాది. తండ్రిగా మావారి జీవితం వారిది. ఒక వ్యక్తిగా మా అబ్బాయి జీవితం ఎప్పుడూ వాడిదే. మాది కాదు. అందరి లాంటి శక్తి సామర్ధ్యాలు వాడికి లేవు కాబట్టి, ఆ జీవిత మార్గం వాడికి సుళువు చెయ్యడానికి మాకు చేతనైనది మేము చెయ్యాలి.

ఇది నాకు ఇష్టమైన సామ్యం (analogy). చాల ఏళ్ళు నా జీవితప్రయాణాన్ని ఇలా పోల్చుకునేదాన్ని. నేను, మా అబ్బాయి ఒక కొండ ఎక్కడం మొదలెట్టి పైకి వెళుతున్నామట, కొంత దూరం వెళ్ళి, తలెత్తి చూస్తే కొండ ఎత్తు మరికొంచం పెరిగినట్టు తోచేది. సరే మరికొంచం శ్రద్ధగా నడవడం మొదలెట్టి, కొంత సేపటి తరవాత పైకి చూస్తే, కొండ మరింత పెరిగినట్టు కనబడేది. ప్రతిసారి నీరసం వచ్చి ఇది ఎంత ఎక్కినా తరగని కొండలా ఉందే అనుకునేదాన్ని. ఒకసారి ఉన్నట్టుండి జ్ఞానోదయం అయినట్టు వెనక్కి చూస్తే, మేము అప్పటిదాకా ఎంత ఎత్తు ఎక్కేమో తెలిసింది. అప్పుడు అర్ధం అయింది. పెరుగుతున్నది కొండ కాదు, నా మనసులో నేను మార్చుకుంటూ వెళుతున్న గమ్యం యొక్క స్థాయి అని. అంటే మా అబ్బాయి చేరుకోవలసిన స్థాయిని, నేను కాలం గడిచిన కొద్దీ ఎక్కువ చేసుకుంటూ వెళుతున్నాను. మానసిక ఇబ్బందులు గల పిల్లల తల్లిదండ్రులకే కాదు, ఉన్నతమైన ధ్యేయాలు ఉంటే గాని, ఒక మనిషికి గాని, సమాజానికి గాని, దేశానికి గాని, జాతికి గాని పురోభివృద్ధి ఉండదు. అంతో ఇంతో ఫలితాన్ని చూస్తున్నప్పుడు మనం పడే శ్రమలో కూడా ఆనందం కనబడుతుంది.

జీవితంలో మాకు వచ్చిన ఈ ఒడిదుడుకులని అనుభవించేక మావారు సాంబశివరావుకు ఒక మంచి ఆలోచన వచ్చింది. అన్ని విధాలా అభ్యుదయాన్ని సాధించిన ఈ దేశంలో(అమెరికా) ఉంటూ, జరుగుబాటుకు పెద్దగా లోటులేని మాకే ఈ పరిస్థితి ఇంతకష్టంగా తోస్తే, తను పుట్టిపెరిగిన పల్లెటూళ్ళో పేదవాళ్ళకి ఇలాంటి సంతానం ఉంటే వాళ్ళ సంగతి ఏమిటి? అని. ఆ భావమే 2004లో "కాశీనాధుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్ట్" అన్న సంస్థగా రూపు దిద్దుకుంది. ఈనాడు ఎలకుర్రు, అవనిగడ్డ, బందరు అనే మూడుఊళ్ళలో కలిపి వందమంది పిల్లలకు సేవలను అందిస్తోంది. కిందటి ఏడు కె.డి.బి. సంస్థకు భారత రాష్ట్రపతి అవార్డ్ వచ్చింది. అమెరికాలో కూడా "కాశీనాధుని దుర్గాంబ బుచ్చయ్య ఇన్క్" అనే పేరుకింద " స్పెషల్ ఒలింపిక్స్" మొదలైన కార్యక్రమాలకి కొంతవరకు సహాయాన్ని అందజేస్తోంది. "కాశీనాధుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్ట్/ ఇన్క్" అన్న ఈ పేరులో ఉన్న మా అత్తగారు దుర్గాంబగారు, మామగారు బుచ్చయ్యగార్ల పేర్లతో బాటు, మాపిల్లలు దుర్గామాధవి, బుచ్చిశరత్ ల పేర్లు కలిసిపోవడం నాకు ఎంతో గర్వకారణం అయిన విషయం. మా ఆశయాలకి అండగా నిలిచి, తన నిరంతరకృషితో ఈసంస్థని ఇంత వృద్ధిలోకి తీసుకొచ్చిన మాబావగారు, శ్రీ కాశీనాధుని నాగేశ్వరావు పంతులు గారికి నా నమస్సులు. మా సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి వందలాది వందనాలు. మాకు ధనసహాయాన్ని అందజేస్తున్న బంధువులకి, మిత్రులకి రెండు చేతులా జోతలు.

గతచరిత్రను అప్పుడప్పుడు తలుచుకుంటూ వర్తమానంలో జీవించడం మాత్రమే సామాన్య మానవులుగా మనకు తెలిసింది. కె.డి.బి. సంస్థ ద్వారా, ఆధునిక ప్రపంచానికి కొంత దూరంగా ఉన్న, ఎలకుర్రు వంటి గ్రామప్రాంతాలలో ఉన్న నలుగురు పిల్లలని, కనీసం, తమ కనీసఅవసరాలు తీర్చుకునే స్థాయికి తీసుకురాగలిగి, తద్వారా నలుగురు తల్లిదండ్రులకి కాసింత ఉపశమనం కలిగిస్తే , మా జన్మధన్యం అయినట్టుగానే నేను, సాంబశివరావు అనుకుంటున్నాము. (ముగింపు వచ్చే సంచికలో)




Raja Kanukollu
Broker Associate

Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

Put experience to your advantage..... Call Raja!

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21 Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

## సూపరే సూపర్

శ్రీమతి శ్యామలాదేవి దశిక North Brunswick, NJ



ఏవండోయి మన శంకర్రావు గారి మన వడ్ని చూసారా? బూరెల్లాంటి బుగ్గలతో వుంగరాలజుట్టుతో సూపర్-గా వున్నాడు కదండీ?! అసలు వాడే కాదు, వాళ్ళింట్లో అందరూ సూపర్ గానే వుంటారు ! ఏమిటీ ఈ మధ్య ప్రతిదానికీ నేను **సూపర్ … సూపర్** అంటున్నానంటారా? ఏం చెయ్యమంటారు తెలుగుఛానల్స్ చూసి చూసి వెధవది నాకూ అలవాటై పోయింది! ఏమిటీ తెలుగులో ఎన్నో మాటలుండగా కరువొచ్చినట్టు ఆ మాటే ఎందుకూ వాడటం అంటారా? సరే మీరు ఏ కాలంలో వున్నారు?

మన పెళ్ళయిన తర్వాత బొంబాయిలో మనం మూడేళ్లు వున్నాం. మొదటిసారి కొత్తగా కాపరానికి వెళ్తునప్పుడు మా అమ్మ ఓ సీసా నా చేతిలో పెట్టి "ఇదిగో వంట సరిగ్గా చెయ్యడం వచ్చే వరకు ఈ పొడి నీకు వుపయోగ పడుతుంది వాడుకో " అంటూ ఇచ్చింది. అన్నం వండాలంటే బియ్యంలో ఎన్ని నీళ్ళు పొయ్యాలో కూడా తెలియని నేను, ఏం వండినా అందులో ఇంత పొడి చల్లేదాన్ని. కొద్దిరోజుల తర్వాత మీరు ఉన్నట్టుండి "నువ్వు కూర చేసినా, పప్పు చేసినా, సాంబారు చేసినా అన్నీ ఒకేలా వుంటున్నాయి" ఇదెలా సాధ్యం అంటూ కూపీ తీసారు.

మా అమ్మ ఇచ్చిన ఆ కూరపొడి లాంటిదే ఈ **సూపర్** అనే మాట కూడా. వెనక తెలుగులో మాట్లాడేటప్పుడు సందర్భానుసారంగా మాటలు వాడేవాళ్ళం. విషయాన్ని బట్టీ, సందర్భాన్ని బట్టీ దానికి తగిన పదాలు వాడేవారు. ఇప్పుడు ఆ అవస్థలు ఆ పట్టింపులు లేవు.

"సర్వం జగన్నాధం" అన్నట్టు అన్నింటికీ ఒకటే మాట అదే సూపర్. ఈ సూపర్ లో వున్న స్పెషల్ ఏమిటో తెలుసా ! ఈ మాటను అన్నింటికీ, అందరికీ, అన్నిచోట్లా, అన్నివేళలా హాయిగా వాడేయచ్చు. మీరు ఇండియా వెళ్ళి ఎవరితోనైన మాట్లాడండి ప్రతి వాళ్ల నాలిక చివర ఉండే ఊత పదం ఇది . ఈ మాట లేకుండా ఒక్క వాక్యం మాట్లాడలేరు. ఫ్రెండ్ పెళ్ళికి వెళ్ళి వచ్చిన మా అన్నయ్య కూతుర్ని, పెళ్ళి ఎలా జరిగిందే? అని మా అమ్మ అడిగితే అది వెంటనే "సూపర్ గా జరిగింది నానమ్మా. పెళ్ళికొడుకు సూపరున్నాడు. పెళ్ళికూతురు మేకప్ లో సూపర్ గా వుంది ! పెళ్ళి కొడుకు కారుని సూపర్ గా డెకరేట్ చేసారు … అంటూ **సూపర్** స్తోత్రం చదివింది.

మా అమ్మా వాళ్ళింట్లో వంట చేసే తాయారమ్మగారు దగ్గర్లోనే ఓ టైలర్ వున్నాడంటే అతనెవరో తెలియని నేను,"బ్లౌజులు పాడు చెయ్యడు కదా?" అని అంటే ఆవిడ వెంటనే "భలేవారే! టైలర్ సుబ్బారావ్ ఏం కుట్టినా సూపర్ గా వుంటాయి.అందరూ అతన్ని **సూపర్ సుబ్బారావ్** అంటారు తెలుసా" అంటూ సూపర్ లెవెల్లో నా వైపు చూసింది!

మా పెదనాన్నగారింట్లో వాళ్ళ కొడుకు-కోడలు శ్రీ సత్యనారాయణ వ్రతం చేస్తుంటే అందరం వెళ్ళాం. ఇద్దరికీ చెరొక చోటా వుద్యోగంట. పాపం వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడేసుకుంటూ పూజ చేసాం అనిపించారు. ఇంక పురోహితుడు గారు శ్రద్ధగా సెల్ ఫోన్ పక్కనే పెట్టుకుని, మోగినప్పుడల్లా టక్కున మంత్రం ఆపి బుకింగులు చేసుకుంటూ పూజ చేయించాననిపించాడు. ప్రసాదం ఒక్కటీ ఇంట్లో చేసి భోజనాలు కేటరింగ్ కు ఇచ్చారుట. పులిహోర, బొబ్బట్లు ఉంటాయని నేను అనుకుంటే, మష్రుం మంచురీయాలు, పీస్ పులావులు, పాస్టా సాలడ్-లు పెట్టారు. ఇదంతా చూస్తూ మనసులో నేను ఆశ్చర్యపోతుంటే అందరూ సత్యం-సుజాతల దగ్గిర కెళ్ళి ఎరేంజ్ మెంట్స్ సూపర్ గా వున్నాయని, శాస్త్రి గారు సూపర్ గా పూజ చేయించారని, భోజనం సూపర్ గా వుందనీ అంటుంటే అర్జంట్ గా ఓ **సూపర్ సైకియాట్రిస్ట్** దగ్గిరికి వెళ్ళి నా బుర్ర చెక్ చేయించుకోవాలనిపించింది.

ఇంక సినిమాల టాపిక్ వస్తే చెప్పేదేలేదు. ఈ సూపర్ అనే మాట పుట్టిందే అక్కడనుంచి. సినిమా బాగుంటే "ఆబ్బో సినిమా సూపర్ లెక్క నుంది" అని ఒకవేళ బాగ లేక పోతే "సూపరుంటదని ఏల్లినా సూపర్ సెత్తగుంది " అనేయటం. సినిమా రాకుండానే ఆడియో రిలీజ్ ఫంక్షన్ అంటూ సినిమా సూపర్ హిట్ అవుతుందనీ, హ్యా

మర్ సూపరు గా వుంటుందనీ, పాటలు సూపర్ అని, ఈ సినిమా సూపరు కలక్షన్స్ తెస్తుంది అంటూ సూపర్ గా డోలు వాయించేస్తారు.అందరూ **సూపర్ స్టార్ లే** ... అన్నీ **సూపర్ హిట్ మూవీలే**!

మా రెండో అక్కయ్య, వాళ్ళ అమ్మాయి ఆఫీసు నుంచి వచ్చేదాకా, దాని ఇద్దరి పిల్లల్ని బేబీ సిట్ చేస్తుంది. ఇంట్లోకి వస్తూనే షూస్ ఓ మూలా, స్కూల్ బ్యాగ్ ఓ మూలా విసిరేసే విక్రమ్ తో మా అక్కయ్య, " ఏరా క్లాసు లో బుద్ధిగా వున్నావా? " అంటే వాడు వెంటనే " **ఆ సూపర్** గా బిహేవ్ చేశా అమ్మమ్మా" అంటాడు. వాడి చెల్లెల్ని" పరీక్ష ఎలా రాసావే " అని అడిగితే సూపర్ గా రాసా అంటుంది. మనం మళ్ళీ ఏ ప్రశ్నలు అడక్కుండా వెంటనే టీవీ ఆన్ చేసుకుని ఇద్దరూ సూపర్ మాన్ చూడ్డం మొదలు పెడ్తారు.

నా చిన్నప్పుడు మా తాతగారు అన్నింటికీ " శుభం ' అంటుండేవారు. ఎవరయినా నమస్కారం చేస్తే శుభం. ఇంటికి వచ్చినవారు వెళ్ళివస్తాం అంటే శుభం. వంట అయింది, అమ్మ భోజనానికి రమ్మంటోంది తాతయ్యా అంటే శుభం. ఇలా అన్నింటికీ శుభంతో సమాధానం చెప్పేవారు. మా తాతయ్య నాటి కాలంలోని "శుభం" ఇప్పటికాలంలో "**సూపర్**" గా మారిందనుకుంటా ! అందుకే ఈ సూపర్ మాట విన్నప్పుడల్లా నాకు వెంటనే మా తాతయ్యే గుర్తుకు వస్తాడు. ఆ తాతయ్యే ఎవరైనా "నాకు ఏ పూజలు తెలీవు, ఏ మంత్రాలు రావు అని బాధపడుతుంటే ఫరవాలేదు అన్నింటికీ బదులుగా "ఓం" అని అనుకో" అంటూ సలహా ఇచ్చేవారు. అలాగే బుల్లితెర లో యాంకరింగ్ చెయ్యాలంటే చక్కని తెలుగు రావాలని, మంచి వొకాబ్యులరీ వుండాలనీ రూల్ లేదు. "హాయ్ వ్యూయర్స్, వెల్కమ్ టు అవర్ షో " అనేసి సూపర్ అనే మాటను ఎన్ని సార్లు ఎన్ని రకాలుగా అనచ్చో నేర్చుకుంటే చాలు గ్యారంటీగా యాంకర్ అయి పోవచ్చు. నేను రోజు చూసే వంటల ప్రోగ్రాం లో యాంకరింగ్ చేసే వాళ్లకు వంటకు సంబంధించిన మాటలతో, జ్ఞానంతో పని లేదు. ఒక్క సూపర్ అనే మాటతో మొత్తం షో కానిచ్చేస్తుంటారు !

"ఆ ఇంటి వంట- ఆ వూరి వంట" అంటూ అన్ని వూళ్ళకు అందరిళ్ళకు ఈ యాంకర్లు వెళ్తూ వుంటారు పాపం. ఇంటికి వెళ్లేముందు ఆ ఊరి దేవాలయం ముందర, పంట పొలాల గట్టు మీద , ఆ ఊళ్ళో వున్న పశువుల మధ్యా నిలబడి ఒయ్యారాలు పోతూ పరుగులెత్తుతూ, గంతులేస్తూ పోజులు ఇచ్చి, ఆ తర్వాత జాలీగా ఆ ఇల్లాలి ఇంటికి వెళ్తారు. ఇంక అక్కడినుంచి మొదలు పెడతారు, మీ ఊరు సూపరు ... మీ వూళ్ళో జట్కా బండి సూపరు ... మీ ఇల్లు సూపర్ ... మీ ఇంట్లో డెకరేషన్ సూపరు ... అన్నింటికీ మించి ఈ నగల్లో మీరు సూపర్ గా వున్నారంటూ వాళ్ళ **సూపర్** ప్రతిభను సూపర్ గా ప్రదర్శిస్తూ వుంటారు. ఓపక్క వాళ్ళను సూపర్ అంటూనే మరోపక్క మీరు వుట్టి హౌస్ వైఫా? టైంపాస్ఎలా అవుతుందంటూ గృహిణిని కించ పరుస్తూ వుంటారు. వాళ్ళతో రెండునిముషాల్లో వంట పూర్తిచేయించి, లిప్-స్టిక్ చెదిరిపోకుండా జాగ్రత్తగా నోట్లో వేసుకుని అయిటము సూపర్ గా వుందని డిక్లేర్ చేస్తారు. "వంట రుచిగా వుంది". "ఘుమఘుమలాడుతోంది". "ఘాటుగా వుంది". "కమ్మగా వుంది". "మృదువుగా వుంది". "సుగంధ ద్రవ్యాల వాసన" ఇలాంటి మాటలతో పనిలేదు. ఒక్క సూపర్ అనే మాటలోనే ఇవన్నీ దాగి వున్నాయని మనమే అర్థం చేసుకోవాలి వంట చేసిన వాళ్ళ కష్టం వుంచుకోకుండా వాళ్లకు ఓ చీర ఇచ్చేసి మీ కలరుకు ఈ రంగు సూపర్ గా సూటైయింది అంటూ సర్టిఫికెట్ ఇచ్చేస్తారు.

"అమ్మమ్మల చేతి వంట అమృతం" అంటూ ప్రోగ్రాం లో భాగంగా పాతతరం వారి దగ్గరకు వంటల కోసం పరుగెత్తుతూ వుంటారు. బామ్మా ! బామ్మా ! అంటూ వాళ్ళ బుజాల మీద వాలిపోతూ, గారాలు పోతూ ఆ పెద్ద వాళ్లను కూడా ఎప్పటి లాగే "నువ్వు సూపర్ మామ్మ. తాతగారు కూడా నీలాగే సూపరేనా " అని అడిగేస్తు సూపర్ ప్రేమను చూపిస్తూ వుంటారు. నా చిన్నప్పుడు సూపర్ అనే మాటను ఇంట్లో నాన్న అంటుంటే వినేదాన్ని. స్కూళ్ళు తెరిచారు పిల్లలికి బట్టలు కుట్టించాలీ అని అమ్మ అంటే ఇప్పుడు కుదరదు, ఈ ఏడాది సూపర్ కొని వేస్తే కానీ పైరు ఎదిగేటట్లు లేదు అనీ, ఇవ్వాళ పట్నం వెళ్ళక పోతే సూపర్ బస్తాలు అయిపోతాయని, సూపరేసాక ఇక పంటకు తిరుగేమున్నదని ఇలా ... నాకు తెలిసిన **ఆ సూపరు** భూమిలో సారం లేకపోయినా, నాటిన విత్తనాలు పుష్టిగా లేకపోయినా, వర్షాలు ఓ మాదిరిగా పడినా పంటదిగుబడికి బాగా వుపయోగ పడేది. ఈ రోజుల్లో మనకు తెలుగు భాషా పరిజ్ఞానం లేకపోయినా, సందర్భానికి తగినట్టు




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**

**Plainsboro, NJ 08536**

**609-750-7300**

**Cell Phone 732-470-4717**

గా మాట్లాడగల  నైపుణ్యం లేకపోయినా, పెద్దవారితో తగినట్టుగా సంభాషణ చెయ్యలేకపోయినా ఈ సూపర్ అనే ఇంగ్లీషు పదం మనలోని లోపాన్ని- లొసుగుల్ని చక్కగా కప్పిపుచ్చుకోటానికి సూపర్ గా వుపయోగపడుతోంది.

ఆడంబరాలు - ఆర్భాటాల ముసుగు కప్పుకుని మనం సూపర్ గా బతికేస్తున్నామని సంబరపడిపోతూవుంటాం. ఇప్పుడైనా అర్థమైందా **సూపర్ కున్న సూపర్ విలువేమిటో**? ఏమిటీ కావాలంటే సూపర్ మీద ఏ చేత్తో రాసి పాఠకులకు సుత్తి కొట్టుకో కానీ ఈ సూపర్ సోదితో  మిమల్ని  చంపొద్దంటారా?

***మీ ఐడియా సూపరండోయ్ ... నాకు తట్టలేదు సుమండీ!***

## అమెరికాలోని తెలుగింటి ఇల్లాళ్ళ హృదయాలను ఆవిష్కరించిన కథా సంకలనాలు

**డా. తన్నీరు కళ్యాణ్ కుమార్, కావాలి (ఇండియా)**

సంప్రదాయదాయబద్ధంగా స్వదేశంలో పెరిగి, పెళ్లి పేరుతో తమ సంస్కృతి - సంప్రదాయాలకు - ఆచార వ్యవహారాలకు ఎంతో భిన్నమైన వాతావరణంలోకి అడుగిడిన తెలుగింటి ఆడపడుచుల మనోభావాలను కథల రూపంలోను-కబుర్ల రూపంలోను అందించే ప్రయత్నాన్ని కొంతమంది అమెరికా తెలుగు కథా రచయిత్రులు చేశారు. ఈ కబుర్లు-కథలు ఈనాటి అమెరికా తెలుగింటి ఇల్లాళ్ళకు వర్తించకపోవచ్చు. ఎందుకంటే నేడు అమెరికాకి వస్తున్న ఆడపిల్లల తరహాయే  వేరు. అంతేగాకుండా ఇప్పటి భార్యాభర్తల మధ్య చదువుపరంగా, ఆర్థికపరంగా, సంస్కృతిక పరంగా పెద్ద వ్యత్యాసం ఏమీఉండటం లేదు. కానీ పాతరోజుల్లో ప్రవాసాంధ్రులుగా అమెరికాలో స్థిరపడటానికి వచ్చిన భార్యాభర్తల మధ్య చదువులోను, సంప్రదాయంలోను వ్యత్యాసం చాలా ఎక్కువగా వుండేది. ఆ రోజుల్లో మగవారందరూ పెద్ద చదువుతో అమెరికాకి వచ్చి, ఇక్కడకు వచ్చి కూడా చదువుకునేవారు. కానీ ఆడవాళ్ళు మాత్రం ఎక్కువ మంది కొద్దిపాటి చదువుతో, అప్పటి వరకు తమ గ్రామ పొలిమేరలు కూడా దాటకుండా అమాంతం అమెరికాకి వచ్చిన ఆడపిల్లలే.

ఈ తెలుగింటి గృహిణులు క్రమంగా ఆంగ్ల భాష నేర్చుకొని, చదువులు చదువుకొని తమ జ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని పెంపొందిపజేసుకొని అమెరికా జీవన స్రవంతిలో మమేకమైనారు. ఈ గృహిణులు ఆ విదేశంలో నా అనే వారి తోడు లేకుండా, ఒకరి

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

## *CALL ME AT 732-539-0924*

మీద ఆధారపడకుండా పిల్లల్ని పెంచి పెద్ద చేశారు. భారతీయ కుటుంబ విలువల్ని సంస్కృతి, సంప్రదాయాలను పరాయీ గడ్డపై పదిలపరిచే ప్రయత్నంలో విజయం సాధించారు. అనేక సంవత్స రాల అమెరికా జీవితంలో తమాకు స్వయంగా ఎదురైన అను భవాలను అక్షరాలుగా మలిచి కథా సంకలనాల ద్వారా పాఠకుల ముందుంచే ప్రయత్నం చేసిన రచయిత్రులు అభినందనీయులు. ఈ అనుభవాలు కేవలం వ్రాసిన రచయిత్రులవి మాత్రమే కాదు. అమెరికాలో ఉన్న తెలుగింటి ఇల్లాళ్ళందరివి.

**దశిక శ్యామలాదేవి - "అమెరికా ఇల్లాలి ముచ్చట్లు"**

పురాణం సుబ్రమణ్యశర్మ గారి ఇల్లాలి ముచ్చట్లు రచనను అనుసరిస్తూ దశిక శ్యామలాదేవి గారు చేసిన అద్భుత ప్రయత్నమే ఈ "**అమెరికా ఇల్లాలి ముచ్చట్లు**". తెలుగువారు అమెరికాకు వెళ్తున్న తొలినాళ్ళలో మధ్య తరగతి కుటుంబం నుం డి మధ్య తరగతి చదువుతో , మధ్య తరగతి ఆలోచనలతో పరా యి గడ్డపై అడుగుపెట్టిన తెలుగింటి ఆడపడుచుల మనోభావాలకు – మానసిక సంఘర్షణలకు అక్షర రూపం ఈ "**అమెరికా ఇల్లాలి ముచ్చట్లు**".

శ్రీమతి శ్యామలగారు అమెరికాలో ఒక గృహిణిగా అడు గుపెట్టి, ఉద్యోగస్తురాలై, అమ్మె, అమ్మమ్మ అయి సుదీర్ఘ అమెరికా జీవితాన్ని స్వయంగా ఆస్వాదించి వ్రాసిన అక్షర సత్యాలు ఈ 'ముచ్చట్లు'. రచయిత్రి తన అమెరికా జీవితానుభవాలను పూసల్లో గుచ్చి, పూసుల్లా అందించారు. ఈ కథలలో రచయిత్రి ఒకవైపు అమెరికా ముచ్చట్లు చెబుతూనే, సందర్భానుసారంగా ఒకప్పటి తన స్వదేశీ ముచ్చట్లను కూడా పాఠకుల ముందుంచారు. ఈ కబుర్లన్నీ భార్యభర్తల సంభాషణలే అయినా ఎక్కడా భర్త గారి స్వాభావమేగాని, స్వరూపం కనిపించదు. ఈ ముచ్చట్లు భర్తను నాజుగ్గా మందలిస్తూనే, మగమహారాజులకు అప్పుడప్పుడు చురకలేస్తాయి. కొన్ని సందర్భాలలో భర్తలపై ప్రశంసల జల్లులను కూడా కురిపిస్తారు. భర్త భావాలను గౌరవిస్తూ స్త్రీలు తమ స్వేచ్ఛ – స్వాతంత్ర్యాలను ఎలా పెంచుకోవచ్చో ఈ ముచ్చట్లు చక్కని సూచనలిస్తాయి.

వివాహానంతరం భర్త వెంట అమెరికాకి వచ్చిన తెలుగు పల్లెపడుచులు ఆ వాతావరణం, ఆహారపు అలవాట్లును ఏవగించుకోలేక, తమ స్వదేశమే అన్ని విషయాలలోను మిన్నా అనే అభిప్రాయాన్ని కలిగివుంటారని '**పల్లెటూరి పెళ్ళాం**' అనే కథ తెలియజేస్తుంది. స్వదేశంలో కుటుంబ సభ్యుల మధ్య, బంధు మిత్రుల మధ్య సరదాగా గడిపే తెలుగింటి ఆడపడుచులు వివాహా నంతరం అమెరికాకి వెళ్ళి, అక్కడ అనుభవించే ఒంటరితనాన్ని గూర్చి '**సోల్ మేట్**' అనే కథ తెలియజేస్తుంది. ఈ ఒంటరి వేదనలో భార్యకు భర్తే అన్ని తానై నిలిచి, ఆమెకు మనోధైర్యాన్ని ఇవ్వడమనేది ఎంతో గొప్ప విషయమని ఈ కథలో రచయిత్రి భారతీయ భర్తలపై ప్రశంసలు కురిపించారు. పల్లెటూళ్లో ఆకాశంలో వెళ్తున్న విమానాన్ని అబ్బురపడుతూ చూసే పల్లెటూరి ఆడపడుచులు తమ అదృష్టం కొద్దీ అమెరికా భర్తలను పొంది, అవే విమానాలు ఎక్కి పరవశించిపోవడంలో గల దివ్యానుభూతిని '**లక్కీగళ్**' అనే కథ తెలుపుతుంది.

అమెరికా వంటి విభిన్న వాతావరణంలోకి వచ్చి, అక్కడి జీవన స్రవంతిలో మమేకమై, గృహిణిగా బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తిస్తున్న తెలుగు గృహిణుల గొప్పతనాన్ని '**ఆల్ ఇస్ వన్**' అనే కథ వెల్లడిస్తుంది. ఒక వైపు భార్యగా ఇంటి బాధ్యతలు నిర్వర్తిస్తూ - మరో వైపు ఉద్యోగినిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ అమెరికా సమాజంలో తెలుగు నారీమణులు విజయవంతంగా ముందుకు సాగుతున్న తీరును రచయిత్రి చక్కగా ఈ కథలో వివరించారు. అమెరికా గడ్డపై తెలుగు సంస్కృతి – సంప్రదాయాలు సజీవంతో తొణిగిసలాడుతున్నాయంటే ఆ ఘనత అమెరికాలోని తెలుగింటి ఆడపడుచులకే దక్కుతుందని '**కల్చర్**' అనే కథ వివరిస్తుంది. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను తమ పిల్లలకు వారసత్వంగా అందించడంలోనూ, వాటి విలువను వారికి తెలియ జేయడంలోను అమెరికాలోని తెలుగింటి ఇల్లాళ్ళు పోషిస్తున్న పాత్ర శ్లాఘనీయమనే భావనను ఈ కథ కలిగిస్తుంది.

అమెరికాలో ఒకప్పటి తెలుగింటి ఇల్లాళ్ళకు – నేడు అమెరికాకు వస్తున్న తెలుగింటి ఇల్లాళ్ళకు గల వ్యత్యాసాన్ని '**అప్పుడు – ఇప్పుడు**' అనే కథ వివరిస్తుంది. ఒకప్పటిలా ఇంటి మీద బెంగలు – ఇంటికి డబ్బు పంపించాల్సిన బాధ్యతలు – భాషా సమస్య – స్వదేశానికి వెళ్తే డబ్బు సరిపోతుందో లేదోనసే లెక్కలు వేసుకోవడం .... వంటి సమస్యలు నేటి తరానికి లేవు

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

సరికదా, కనీసం వాటి అర్థాలు కూడా ఇప్పుడు అమెరికాకు వచ్చే వారికి తెలియదని ఈ కథలో రచయిత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.  గతంలో నాలుగురాళ్ళు సంపాదించుకోవడానికి దేశం వదిలి వచ్చిన తెలుగువారు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా బ్రతుకీడ్చారని, కాని నేడు చేతి నిండా డబ్బులుండటంతో ప్రస్తుతతరం పరాయి దేశంలో వున్నా, పక్కింట్లో వున్నంత తీరుగా జీవిస్తున్నారని ఈ కథ తెలియజేస్తుంది. ఒకప్పుడు స్వదేశానికి ఐదేళ్ళకో లేదా పదేళ్ళకో వెళ్ళడం జరిగేదని, కానీ నేడు నెలల వ్యవధిలో స్వదేశానికి వెళ్తున్నారని నాటి – నేటి తరాల వ్యత్యాసాన్ని రచయిత్రి చక్కగా ఇందులో విశ్లేషించారు.

అమెరికాలో సుఖాలను సులువుగా అందిపుచ్చుకోవచ్చునని, డాలర్లను డ్రమ్ములతో నింపేసుకోవచ్చునని కోటి ఆశలతో పరాయిగడ్డ పై అడుగుపెట్టిన భారతీయ మగ మహారాజులు ఎంతో అమాయకులని జాలి చూపిస్తుంది '**పూర్ మగవాళ్ళు**' అనే కథ. రాజభోగం అనుభవించాలని అమెరికాకి వెళ్లి - అక్కడ అంట్లు తోమాల్సిరావడం, హ్యాపీగా అమెరికా జీవితాన్ని గడపాలని వచ్చి అక్కడ హార్ట్ సర్జరీలు చేయించుకోవడం, ఇండియాలో ఈగల బాధ కన్నా అమెరికాలో అతిథుల బాధే ఎక్కువనే సత్యాన్ని గ్రహించలేకపోవడం, యవ్వనంలో అమెరికా జీవితం ఉల్లాసంగా ఉంటుందని వచ్చి - అక్కడ వృద్ధాప్యంలో పడే అవస్థలను గూర్చి ఈకథలో రచయత్రి చక్కగా తెల్పారు. అమెరికాకి వచ్చిన తొలినాళ్ళలో తొలితరం తెలుగు మహిళలకు ఎదురైన వింత అనుభవాలను కళ్ళ ముందుంచుతుంది '**ఆనాటి అమెరికా అనుభవాలు**' అనే కథ.  తెలిసి తెలియని వయస్సులో ఊహా ప్రపంచంలో విహరిస్తూ అమెరికా గడ్డపై అడుగుపెట్టి, ఆ సరికొత్త వాతావరణానికి అలవాటు పడే ప్రయత్నంలో ఎన్నో తప్పొప్పులు చేస్తూ – ఎన్నో గుణపాఠాలను నేర్చుకొని, అమెరికా సమాజంలో మమేకం కావడానికి నాటి తరం మహిళలు చేసిన ప్రయత్నాలను ఈ కథలో రచయిత్రి చెప్పిన తీరు ప్రశంసనీయం. కానీ నేటి తరం మహిళలు అమెరికా సమాజంలో మమేకం




కావడానికి అంతగా కష్టపడాల్సిన అవసరం లేదని ఈ కథ తెలియజేస్తుంది.

ఒకప్పుడు అమెరికా నుండి చుట్టపు చూపుగా స్వదేశానికి వచ్చే వారిని రక్త సంబంధీకులు – బంధు మిత్రులు ఎంతగా ఘన స్వాగతం పలికేవారో, ఎంత అభిమానంగా ఆదరించేవారో ‘**ఆ రోజులే వేరు**’ అనే కథ తెలియజేస్తుంది. ఒకప్పుడు అమెరికా నుండి స్వదేశం వచ్చిన వారిని దివి నుండి భువికి వచ్చిన వారిలా చూసేవారని, వారిని పలకరించడానికి ఎక్కడెక్కడి వాళ్ళో వచ్చేవారని ఒకప్పటి అమెరికాంధ్రుల వైభవాన్ని ఆ కథ చక్కగా ఆవిష్కరించింది. నేడు అమెరికాకు వెళ్ళే వారి సంఖ్య అసంఖ్యాకంగా పెరగడంతో అమెరికాకి వెళ్ళి రావడమనేది సర్వ సాధారణమైయిుందని, ఒకప్పటి విలువ నేడు అమెరికా నుండి వచ్చే వారికి లేదని ఈ కథ తెలుపుతుంది. అమెరికాలో దొరకని తెలుగు రుచులను ఇక్కడకు వచ్చిన మన వారు ఎంత ఆప్యాయంగా ఆస్వాదిస్తారో ఈ కథ చక్కగా వివరించింది.

అమెరికాలోని ఇండియన్ స్టోర్స్ అనేక ప్రాంతాల – భాషల భారతీయులతో ఒక మినీ భారతదేశాన్ని తలపింపజేస్తుందని ‘**లిటిల్ ఇండియా**’ అనే కథ తెలియజేస్తుంది. ఆ స్టోర్స్ కు వచ్చే భారతీయ కస్టమర్స్ వ్యవహరించే తీరును – ఒకరినొకరు పలకరించుకొనే తీరును, అమెరికాలోని తెలుగు వారు మేలైన కూరగాయలను ఎంపిక చేసుకొనే విధానాన్ని – అమెరికాలోని తమ పిల్లల వద్దకు స్వదేశం నుడి వచ్చిన తల్లిదండ్రులు లేదా అత్తమామలు ఆ స్టోర్స్ లోని ధరలను చూసి గుడెలు గుభేలుమనే తీరును రచయిత్రి చక్కని సంభాషణలతో పాఠకుల ముందుంచిన తీరు రచయిత్రి ప్రతిభను తెలుపుతుంది.

అమెరికాలో పుట్టి పెరిగినభారతీయ యువతరం తమ జీవితాలను చక్కగా మలుచుకోవడానికి అమెరికాలోని తెలుగు సంఘాలు ఎంతగా దోహదపడుతున్నాయో **ఇన్విటేషన్** అనే కథ తెలుపుతుంది. పక్క వారికి సాయపడటం – నలుగురితో కలిసి పని చేయడం, పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోవడం ... ఇలాంటి మంచి లక్షణాలను తెలుగు సంఘాలు అమెరికాలోని భారతీయ యువతరానికి నేర్పుతున్నాయని ఈ కథ తెలియజేస్తుంది. అమెరికాలో తెలుగు సంస్కృతికి ప్రాణం పోస్తున్న


Livingston Pediatrics

You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

ప్రాణదాతలు తామేనన్నట్లు వ్యవహరించే కొందరి కోతల రాయుళ్ళపై రచయిత్రి సంధించిన వ్యంగ్యాస్త్రం **సంఘాలు – చట్టు బండలు** అనే కథ .

**చిమట కమల - "అమెరికా ఇల్లాలు"**

మన దేశం అయినా అమెరికా అయినా ప్రతి సంసారంలోను బాధలు, సుఖాలు, చిరునవ్వులు ఉంటాయి. ఐతే అమెరికా లాంటి భిన్న వాతావరణంలోకి జీవన భృతికై అడుగు పెట్టిన అక్కడి భారతీయ కుటుంబాలలోని కష్టాలు - కన్నీళ్లును కమ్మని కబుర్ల రూపంలో చిమట కమల గారు "**అమెరికా ఇల్లాలు**" సంకలనం ద్వారా పాఠకుల ముందుంచారు. అమెరికాలోని తెలుగింటి ఇల్లాళ్ళ సాధక బాధలను ఈ సంకలనం ద్వారా కమల గారు పాఠకుల ముందుంచే ప్రయత్నం చేసారు. అనేక సంవత్సరాల అమెరికా జీవితంలో రచయిత్రి తనకు స్వయంగా ఎదురైన అనుభవాలను అక్షరాలుగా మలిచి ఈ సంకలనం ద్వారా పాఠకుల ముందుంచారు.

అమెరికా అనేది భూతల స్వర్గమని, సుఖాలకు – సంతోషాలకు అది నిలయమని, కోటి ఊహలతో అమెరికాకి వచ్చిన తెలుగింటి ఇల్లాలు, తీరా అమెరికాకు వచ్చాక కీ ఈస్తే తిరిగే బొమ్మలా యాంత్రికంగా ఎలా తయారైందో చెప్పే కథ '**కీలుబొమ్మ**'. అమెరికా లో పనులన్నిటి కన్నా పెద్ద పని ఇంటి పని అని, భార్య భర్తలిద్దరూ ఉద్యోగాలు చేసే వారైతే ఆ పని భారం చాలా అధికమని, అదే గృహిణులకైతే వారమంతా పనేనని ఈకథ తెలియజేస్తుంది. అమెరికాలో పనులన్నీ యంత్రాలే చేస్తాయని భ్రమతో అమెరికాకు వచ్చే ఇల్లాళ్ళకు, ఈ ఇంటిపనులన్నీ ఘనంగా స్వాగతం పలుకుతూ ఆహ్వానిస్తాయని కూడా ఈ కథ తెలుపుతుంది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేసే కుటుంబాలలోని సాధక బాధాలను '**వర్కింగ్ కపుల్**' తెలియజేస్తుంది. కుటుంబంలోని పనులను భార్యభర్తలిద్దరూ పంచుకోవడం – ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళాక చేసుకోవాల్సిన పనులు – పిల్లల బాధ్యతలు – వారాంతంలో కూడా విశ్రాంతి లేని ఇల్లాళ్ళ పరిస్థితులు – అతిథుల ఆహ్వానాలు ... తదితర వివరాలను రచయిత్రి ఇందులో తెలియజేసారు.

అమెరికాలోని తెలుగు కుటుంబాలలోని పిల్లలు తమ మాతృభాష అయిన తెలుగును నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గూర్చి '**మన పిల్లలు – మాతృభాష**' అనే కథ తెలియజేస్తుంది. అమెరికా తెలుగుకుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలుగు నేర్పడానికి ప్రయత్నిస్తున్న తీరును ఈ కథ వివరిస్తుంది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను అమెరికాలోని యుతరానికి పరిచయం చేయడానికి ప్రధాన వాహిక మాతృభాష


**RDS Service Center**

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095





**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.

**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**



For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

మాత్రమేనని ఈ కథ నొక్కి చెబుతుంది. అమెరికాలోని తెలుగు పిల్లలకు హిందీ సినిమాలపై పెరుగుతున్న మోజుని కూడా ఈ కథ తెలుపుతుంది. అమెరికాకు వచ్చిన అన్ని భారతీయ భాషల వాళ్ళు వారి భాషని - ఆచారాల్ని - సంప్రదాయాల్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుంటే, మన తెలుగు వాళ్ళు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆవేదనను వ్యక్తం చేసే కథ '**భాష కందని మనిషి**'. అమెరికాలోని తెలుగు కుటుంబాలకు చెందిన పిల్లలకు మాతృభాష పట్ల అభిమానం పెరగక పోవడానికి వారి తల్లిదండ్రులు కూడా ప్రధాన కారణమని ఈ కథలో రచయిత్రి పేర్కొన్నారు. జపనీస్, చైనీష్ భాషలను సునాయాసంగా నేర్చుకునే అమెరికాలోని తెలుగు కుటుంబాలకు చెందిన పిల్లలు తెలుగు నేర్చుకోవడానికి మాత్రం ఆసక్తి చూపడం లేదని ఈ కథ ఆవేదనను వ్యక్తం చేస్తుంది. అమెరికాలోని బెంగాలీ, గుజరాతీ , మలయాళీ పిల్లలు తమ మాతృభాష పై చూపుతున్న శ్రద్ధను చూసైనా తెలుగు పిల్లలు భాషాభిమానాన్ని పెంపొందించుకోవాలనీ ఈకథ సందేశాన్నిస్తుంది.

స్వదేశంలో జరిగే సంక్రాంతి వేడుకులకు - అమెరికాలో జరిగే సంక్రాంతి వేడుకలకు గల తారతమ్యాన్ని విశదీకరించి '**సంక్రాంతి**' అనే కథ చెబుతుంది. ఉరుకుల, పరుగుల అమెరికా జీవితంలో పండుగల సంస్కృతి మరుగునపడిపోతుందనే ఆవేదనను రచయిత్రి ఈ కథలో వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ అనగానే మనకు గుర్తొచ్చే - ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసుడు, బొమ్మల కొలువులు, కోడిపందాలు మొదలగు మధురానుభూతులను ఎన్నింటినో రచయిత్రి ఈ కథలో స్మరించుకున్నారు. వివాహానంతరం వచ్చిన తొలి సంక్రాంతి పండుగ నాడు రచయిత్రి కొనుకున్న పట్టు చీర తాలుకా జ్ఞాపకాలను '**సంక్రాంతి జ్ఞాపకాలు**' అనే కథ తెలియజేస్తుంది. తెలుగింటి ఆడపడుచులకు - చీరలకు గల అవినాభావ సంబంధాన్ని ఈ కథ తెలియజేస్తుంది. చీరలను గూర్చి ఎంత సమయమైనా అనర్గళంగా మాట్లాడగల తెలుగు ఆడపదుచుల సామర్ధ్యాన్ని గూర్చి - చీరలు కొనడం పట్ల వారు చూపే ఆసక్తిని గూర్చి స్వదేశంలో బట్టల షాపు యజమానులు వ్యవహరించే తీరును గూర్చి - అమెరికాలో బట్టల షాపులో దుస్తులు కొనుగోలు చేసిన తరువాత, అవి మనకు నచ్చకపోతే వాటిని తిరిగిచ్చే అవకాశమున్న సౌలభ్యాన్ని గూర్చి ఈ కథలో రచయిత్రి చక్కగా వివరించారు. అమెరికాలోని చీరల షాపులను గూర్చి, ఆ షాపుల్లో వుండే రకరకాల చీరలను గూర్చి, వాటిని ఎంపిక చేసుకోవడంలో తెలుగు ఇల్లాళ్ళు పడే ఇబ్బందులను


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

గూర్చి '**శారీ షాపింగ్**' అనే కథలో రచయిత్రి చక్కగా వివరించే ప్రయత్నం చేశారు. అమెరికాలో చీరలు సింగారించుకునే సమయం లేకపోయినప్పటికీ, తెలుగింటి ఆడపడుచులు చీరలు కొనడం పట్ల చూపే ఆసక్తిని గూర్చి ఈ కథ చక్కగా వివరించింది.

స్వదేశంలో ఉన్నప్పుడు చాన్తాడంతా వున్నా తెలుగు వారి పేర్లు అమెరికాకు వెళ్ళాక ఏవిధంగా చిక్కిపోయాయో '**నామ రూపాలు**' కథ తెలియజేస్తుంది. అమెరికాలోని భారతీయులు చాలా మంది తమ ఇంటి పేర్లతోనే పిలువబడతారని, అమెరికన్స్ సరిగా తెలుగు పేర్లను సంభోదించలేరు కావున వారు తమకు సౌలభ్యంగా వున్నా పదాలతోనే భారతీయులను పిలుస్తారని ఈ కథ తెలుపుతుంది. ఇంట్లో వాళ్ళ పేర్లన్నింటిని చివర ఒకే పదం వచ్చే విధంగానో లేదా నదులు - పర్వతాలు - ఊళ్ళ పేర్లు వచ్చే విధంగానో పేర్లు పెట్టుకునే పద్ధతి భారతీయులకే కాదు, అమెరికన్స్ కి కూడా ఉందని ఈ కథ చదివితే అర్ధవుతుంది. ఉరుకుల, పరుగుల అమెరికా యాంత్రికజీవితంలో కష్ట సుఖాలను పంచుకొనే ఆత్మీయులు లేక అమెరికాలోని తెలుగు ఇల్లాళ్ళు ఎలా జీవనం సాగిస్తున్నారో '**తోచీ తోచనమ్మ**' కథ తెలియజేస్తుంది. రెండు చేతులు సంపాదిస్తున్నా, మనసిప్పి మాట్లాడుకోవడానికి మన అనే వారు లేక అమెరికాలోని తొలి తరం తెలుగింటి ఇల్లల్లు అనుభవించిన మౌన వేదనను గూర్చి ఈ కథలో రచయిత్రి చక్కగా ఆవిష్కరించారు. మానవుడు సంఘజీవి అని మన పెద్దలు ఎందు కన్నారో అమెరికాకి వెళ్ళిన తరువాత గానీ అర్ధం కాదని ఈ కథలో రచయిత్రి పేర్కొన్నారు.

దేహారోగ్యం కోసం కనీసం వ్యాయామం చేసే తీరిక కూడా అమెరికాలో వున్న మన వారికి ఉండటం లేదని '**మా ఇంటి హెల్త్ క్లబ్**' అనే కథలో రచయిత్రి తెల్పారు. ఏ రోజుకారోజు మార్కెట్లోకి నూతనంగా వస్తున్న వ్యాయమ యంత్రాలను గూర్చి, వాటి సౌలభ్యాన్ని గూర్చి ఈ కథలో రచయిత్రి తెల్పారు. వ్యాయామం పట్ల ఏమాత్రం ఆసక్తి చూపని తెలుగింటి ఇల్లాళ్ళను గూర్చి, ప్రతి రోజు విధిగా వ్యాయామం చేయాలని అనుకుని, ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకొస్తూ వచ్చే అమెరికాలోని తెలుగింటి భర్తలను గూర్చి ఈ కథ తెలియజేస్తుంది. అమెరికా నుండి ఏ మూడేళ్ళకో - నాలుగేళ్ళకో ఒకమారు స్వదేశంలోని తమ వారిని చూడటానికి వచ్చి వెళ్ళే ప్రయాణాల్లో గల పదనిసాలను గూర్చి '**ఇండియా విజిట్**' కథ తెలియజేస్తుంది. ఇండియా వెళ్ళడానికి ముందు ఆరు నెలల హడావుడి, తిరిగొచ్చాక మళ్ళీ అక్కడ కార్యక్రమాలలో నిమ


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

గ్నం కావడానికి మరి కొన్ని నెలల హడావుడి ఎలా ఉంటుందో ఈ కథలో రచయిత్రి తెలియజేసారు. స్వదేశానికి వచ్చిన అమెరికాంధ్రులు స్వదేశీరుచులను ఆప్యాయంగా ఆస్వాదించే తీరును గూర్చి, విదేశంలో ఉండటం వల్ల స్వదేశంలోని మధుర క్షణాలను కోల్పోతున్నామనే వారి ఆవేదనను గూర్చి, విమాన ప్రయాణాల్లో తటస్థించే సమస్యలను గూర్చి ఈ కథ చక్కగా తెలియజేస్తుంది.

అమెరికాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తాలు తీసుకొని, అనేకమంది అమెరికాంధ్ర కథా రచయిత్రులు కథలు వ్రాసారు. వ్రాస్తున్నారు. అనేక కథా సంకలనాలు సైతం వెలుగు చూసాయి. ఐతే పైన పేర్కొన్న కథా సంకలనాలు వీటికి పూర్తిగా భిన్నమైనవి. "**అమెరికా ఇల్లాలు**", "**అమెరికా ఇల్లాలి ముచ్చట్లు**" సంకలనాలలో రచయిత్రులు పేర్కొన్న అంశాలు పుస్తకంలో దాచుకున్న నెమలికన్నువలే తీపిజ్ఞాపకాల్లాంటివి. అమెరికాలో అడుగిడిన తొలితరం మహిళలు ఆ విభిన్న వాతావరణంలో ఎలా మెలిగారో? ఎలా సర్దుకుపోయారో? ఎలా అక్కడి సమాజంలో మమేకం అయ్యారో? ఉరుకుల పరుగుల ఆజీవితంలో తమ కుటుంబ బాధ్యతలను ఎలా విజయంతంగా నిర్వహించారో? తెలుసుకోవడానికి ఈ సంకలనాలు ఎంతగానో ఉపకరిస్తాయి. అమెరికాలోని తొలి తరం మహిళల విజయ ప్రస్థానాన్ని తెలిపే కరపత్రాలుగా ఈ సంకలనాలను పేర్కొనవచ్చు.

## మీరు కోరుకున్న భారత్!

**డా. గవరసాన సత్యనారాయణ**

"తెలివైనవారిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో భారతదేశం ముందు ఉన్నది. బ్రిటనుల, అమెరికా దేశాల ఆర్థిక స్థితి బాగుందీ అంటే కారణం భారతదేశమే. మైక్రోసాఫ్ట్, సిటీ బేంకు, సిలికాన్ వేల్లీలో తెలివైన భారతీయులు ఆధిపత్యము వహిస్తున్నారు." - జెస్సీ జాక్సన్, కలకత్తా, 2/24/2014.

మీరందరూ ఎప్పుడో ఒకప్పుడు భారతదేశానికి వెళ్ళి ఉంటారు. విమానం నుండి బొంబాయిలో దిగిన వెంటనే, న్యూయార్కు కెన్నడీ ఏయిర్ పోర్ట్ కన్నా బాగుంది అనిపిస్తుంది. లంచాల కోసం కష్టమ్స్ అధికార్లు పూర్వం పెట్టే బాధలు ఇప్పుడు లేవు. అంతా గ్రీన్ చానెల్ లో వెడుతున్నారు. డాలర్లు రూపాయలగా మార్చుకొవటానికి ఎక్చేంజి కౌంటరు దగ్గరకు వెళ్ళి, డాలర్లు ఇస్తే, 'వెనుకటికన్న ఎక్కువ రూపాయిలు ఇస్తున్నారు,' అని సంతోషించాను. 'చిల్లర నోట్లు ఇవ్వండి' అని బేంకు ఆఫిసర్ని అడిగితే, "చిల్లర నోట్లు ఎవ్వరికి కావాలి అండీ?" అని వెయ్యి రూపాయల నోట్లుతో పాటు మిగిలిన సొమ్ముకు చిల్లర నోట్లు ఇచ్చాడు. ఏయిర్ పోర్ట్ నుండి బయటకు వచ్చి కాఫీ కొనుక్కుంటే, అపుడు తెలిసింది ఎక్చేంజి కౌంటర్ లోని వ్యక్తి చెప్పిన విషయం. కాఫీ ఖరీదు 75 రూపాయలు! వెనుకటికి రైలులో ఐదు రూపాయలకు కప్పు కాఫీ కొనుకొన్నట్లు గుర్తు. రోజులు మారిపోయాయి. అయితే నిజంగా భారత్ బాగు పడిందా?

**అప్పటికి కావలిసినది ఏది?**

ఫుల్ బ్రయట్ స్కాలరుగా (Fulbright Scholar,1966) అమెరికా వెళ్ళి, విద్యాభ్యాసం పూర్తి చేసి, గొల్లప్రోలు గ్రామములో, మా మామగారి ప్రోత్సాహముతో, 1972 సంవత్సరములో సుశృత క్లినిక్ ను స్థాపించాను. ఒకరోజు ఉదయం, ఏడేళ్ళ బాలుడిని, రెండెడ్ల బండిలో పడిపొయాడని, దెబ్బలకు కట్లు కట్టమని తీసుకుని వచ్చారు. బడికి పొయేదారిలో రహదారి ఉంది. దానిని దాటి బడికి పోవాలి. బాలుడి ఇంటికీ బడికి మధ్య దూరం రెండు కిలోమీటర్ల దూరం కన్న ఎక్కువ ఉంది. రహదారి దాటకుండా, బడి దగ్గరగా ఉంటే ఈప్రమాదం జరిగిఉండేది కాదు. బడి దగ్గరగా ఉండాలి అంటే ఏమి చేయాలి? జిల్లాలో ముఖ్య విద్యాధికారి అయిన డి.ఇ.ఓ. గారి దగ్గరకు పోయి బాలుడి ప్రమాదం గురించి చెప్పి , కొత్తబడి ఎలా స్థాపించాలి? అని అడిగాను. "ఆ పేటలో బడికి పోయే పిల్లలు ఎంతమంది ఉన్నారు? అందులో ఎంతమంది బడికి పోతున్నారు? కొత్తబడి పెట్టుటకు అయ్యే ఖర్చు ఎవరు పెడతారు? ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి" అన్నారు. గొల్లప్రోలు వచ్చి ఆలోచన చేసాను. నా దగ్గర కాంపౌండర్ గా పనిచేస్తున్న శ్రీ కొమ్మన వీర వెంకట సత్యనారాయణకు వివరాలను పోగుచెయ్యమని చెప్పాను. ఆ సమయములో డాక్టరు శ్రీ కొల్లి భాస్కరరావుగారి కాంపౌండర్ అయిన సుబ్బారావుగారి స్థలము గాంధీనగరములో అమ్మకానికి ఉందని తెలిసింది. శ్రీమతి నేను కలసి, ఆయన అమ్మిన రెండు

ఎకరాల స్థలం కొన్నాము. అందులో ఒక ఎకరము బడికి ఇవ్వాల ని నిర్ణయముచేసి, జిల్లాపరిషత్ వారి పేర రిజిస్టరు చేయించాము. పదివేల రూపాయలను ట్రెజరీలో చెల్లించి రసీదుతో పాటు బడిపిల్ల ల వివరాలను డి. ఇ. ఓ. గారికి ఇచ్చాము. ఆవిధముగా, అప్పటి కే దివంగతులైన మామగారు, డాక్టరు శ్రీ మలిరెడ్డి వేంకట్రాజుగారి పేరన గొల్లప్రోలులో ప్రాధమిక పాఠశాల ప్రారంభమయింది. పదికా లాల పాటు బడి ఉంటుంది కాని, దాని అభివృద్ధి ఎలా?శ్రీ అడపా వీరభద్రరావుగారి ఆధ్వర్యములో పాఠశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశాము. ఇప్పటికీ (2014) పాఠశాల చక్కగా నడుస్తు న్నది.

**లయన్సు కేన్సరు ఆసుపత్రి, విశాఖపట్నం**

గొల్లప్రోలులో నివసిస్తున్నా, పిఠాపురం లయన్సు క్లబ్బు వారు నన్ను సభ్యుడుగా చేర్చుకుని, మెడికల్ కేంపులకు (వైద్య శిబిరాలకు) ఇన్-చార్జీగా, వైద్య శిబిరాల నిర్వహరణ బాధ్యతను నాకు అప్పచెప్పారు. ప్రతి ఆదివారము పల్లెలకు పోయి, లయన్సు క్లబ్బుమెంబర్లతో వైద్యశిబిరాలు నిర్వహించాము. తుమ్ములు, దగ్గులు, చర్మవ్యాధులు, కడుపునొప్పి వగైరా వ్యాధు లకు మందులిచ్చినా , ముదిరిన కేన్సరు జబ్బుతో వచ్చిన వారికి ఏమి ఇవ్వాలో తెలిసేది కాదు. అప్పటికి దగ్గరలో ఉన్న కేన్సరు చికిత్సాకేంద్రము మదరాసులో ఉన్న అడయారు కేన్సరు ఆసుపత్రి. అక్కడకు పోయి వైద్యము చెయించుకోండి, ధనసాయము చేస్తాము అంటే, 'మాకు భాష రాదు, భోజనము పడదు' అని మదరాసు పొయేవారు కాదు. దగ్గరలో కేన్సరు ఆసుపత్రి ఉంటే బాగుంటుంది అన్న ఆలోచన 1975 లో వచ్చింది. అప్పటికి లయన్సు జిల్లా అన్నది అటు నిజమాబాదునుండి ఇటు శ్రీకాకుళం వరకు ఉండేది. అంధత్వనివారణ కోసం పలు శిబిరాలను లయన్సు క్లబ్బువారు నిర్వించేవారు. కాని కేన్సరు గురించి పట్టించుకునేవారు కాదు. విశాఖపట్నము లయన్సు క్లబ్బులో ఉన్న శ్రీ అల్లూరి సత్యనారాయణ ప్రసాదు, కాసిం మెప్టీ, కీర్తిశేషులు యెం.సత్యనారాయణ, యెం.సుదర్శనస్వామి వంటి మిత్రుల సాయముతో లయన్సు కేన్సరు ఆసుపత్రిని (చారిటబుల్ ట్రస్ట్ గా) 1984 సంవత్సరములో రిజిస్టరుచేసాము. ఒక రోజు, భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించిన మిత్రులు, శ్రీ పర మేశ్వరరావుగారు గొల్లప్రోలు వచ్చారు. ఆయనతో కేన్సరు ఆసు పత్రి స్థాపించటంలో ఆలశ్యం అవుతోంది, దీనికి నివారణోపాయం ఎమిటి? అని ప్రశ్నించాను. 'మూటాముల్లు సర్దుకుని గొల్లప్రోలును వదిలి విశాఖపట్నం వెళ్ళితేనే కేన్సరు ఆసుపత్రి వస్తుందని చెప్పారు. ముందు ఆలోచన లేకుండా, 1985 సంవత్సరములో గొల్లప్రోలులోని సుశ్రుత క్లినిక్కును మూసి, కుటుంబసమేతంగా విశాఖపట్నం వెళ్ళాను. కేన్సరు ఆసుపత్రి వచ్చింది కాని, నా ఆర్థిక ఇబ్బందులు పోలేదు. పైపెచ్చు బాగుగా డబ్బు వస్తున్న గొల్లప్రోలులో ప్రాక్టీసును వదులుకుని విశాఖపట్నం వచ్చాడంటే, కేన్సరు ఆసుపత్రిలో వచ్చే లాభాన్ని తన సొంతం చేసుకోవాలని పధకము వేసాడని అని కొందరు లయన్సు మిత్రులు ప్రచారం చేసారు. లయన్సు కేన్సరు ఆసుపత్రి వారు ఓ కమిటీని వేసి “డాక్టరు సత్యనారాయణ ఏమి డబ్బు తిన లేదు” అని తేల్చి చెప్పా రు. అయినా నామనస్సు విరిగిపోయింది. మూసిన సుశ్రుత క్లిని క్కును తిరిగి తెరవలేక, అమెరికా 1972లో వచ్చాను. చేసిన పనిని గుర్తు పెట్టుకుని , ఇప్పటికీ నన్ను కేన్సరు ఆసుపత్రి ట్రస్టీగా ఉంచారు. సీతమ్మధార, విశాఖపట్నంలో ఉన్న లయన్సు కేన్సరు ఆసుపత్రిలో, నేడు, వందకు పైగా కేన్సరు రోగులు ఇన్-పేషంట్లుగా చికిత్స పొందుతున్నారు.

**సురక్షిత నీటి సరఫరా**

అమెరికాలో నివసిస్తున్న మేము, ప్రతి సంవత్సరంలో ఆరు నెలలపాటు (అంటే 180 రోజులకన్నా తక్కువగా) గొల్లప్రోలు లో ఉండాలని 2006లో నిర్ణయము చేసాము. గొల్లప్రోలులో సు రక్షిత నీరులేదు. పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకినాడ పోయినప్పుడు, కారులో ముప్పైలీటర్ల నీటిడబ్బాను కొని, గొల్లప్రోలు తీసుకొనివాచ్చేవాళ్ళము. ఇన్నాళ్ళు గొల్లప్రోలు వాస్తవ్యులు సూరీడుచెరువు నీరు తాగేవారు, లేదా ఇటీవల తాటిపర్తి నుండి పైపులు ద్వారా 'బోర్-వెల్' నీటిని తాగుతున్నారు, వారి ఆరోగ్యము బాగుగా లేదా? కలుషితమైన నీరు తాగితే నీళ్ళ విరోచనాలు, పచ్చకామెర్లు, వగైరా జబ్బులు వస్తాయి కదా? ఊరిలో ఉన్న డాక్టర్లని, మందులషాపువాళ్ళని అడిగితే తెలిసింది, సురక్షితమైన నీరు ప్రజలకు కావాలని. సురక్షితమైన నీటి ప్రోజెక్టును ఏర్పాటు చేయాలి అంటే పది లక్షల రూపాయలు

కావాలి. అమెరికాలో ఉన్న మిత్రుల సాయంతో, గొల్లప్రోలులో 'ఆక్వా-అమెరికానా' అన్న పేరుతో, సురక్షిత నీటిపధకాన్ని ప్రారంభించాము.'సురక్షిత నీటిపధకమునకు నడపుటకు అయ్యే ఖర్చులు నీటిని తాగేవారే భరించాలి' అని తీర్మానం చేసాము. గొల్లప్రోలు వాస్తవ్యుడైన శ్రీ మొగలి శివ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈపధకము చక్కగా నడుస్తున్నది.

**ఈ పధకాల వెనుక ఆలోచన ఏమిటీ?**

ఈ పధకాలని గురించి వ్రాయడానికి కారణం స్వోత్కర్ష చేసుకునే ఉద్దేశ్యంతో కాదు.సమాజ సేవ అనేది సమిష్టి కృషి గానీ వ్యష్టి కార్యం కాదు అన్నది నా అభిప్రాయం. విజ్ఞులయిన తెలుగు జ్యోతి పాఠకులు సహృదయంతో అర్ధం చేసుకుంటారని ఆశిస్తున్నాను. ఈదేశంలో స్థిరపడిన మనవాళ్ళు ఎందఱో ఇలాంటి పధకాలు, ఇంతకన్నా పెద్దఎత్తున చేస్తున్నారన్నది కాదనలేని సత్యం. గత ఇరవయి సంవత్సరాల్లో భారతీయ సమాజం ఏంతో సామాజికంగా, ఆర్ధికంగా చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించింది. మనదేశం సాధించిన అభివృద్ధిఫలాలు అందరికీ సమానంగా అందని ప్రస్తుతపరిస్థితుల్లో మనం అందరం మన జ్ఞానాన్ని, అనుభవాల్ని, ప్రయత్నాల్ని సంఘటిత పరచుకుంటే మనం ఇంకా ఎంతో సాధించగలం.

**ఘనమైన చరిత్ర గల భారతదేశ ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

భారతదేశ చరిత్ర చదివితే గుండెఝల్లుమంటుంది. ఒకప్పుడు భాగ్యనగరంలో (ఇప్పటి హైదరాబాదు) వజ్రాలను చూసిన విదేశీ వర్తకులు భారతదేశ పరిస్థితిని మెచ్చుకున్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలంలో రత్నాలు, ముత్యాలు వీధుల్లో రాసులుపోసే అమ్మకం జరిపేవారని చదువుకున్నాం. క్రీ.పూ.327 గ్రీకు వీరుడు, అలెగ్జాండరు భారతదేశముపై దండెత్తాడు. మహమద్ ఘజ్నీ క్రీ.శ. 971-1030 మధ్య భారతదేశములో ఉన్న సంపద కోసం యుద్ధము చేసాడు. ఆతరువాత మహమ్మద్ ఘోరీ క్రీ.శ. 1149 – 1206 మధ్య భారతదేశంపై పదహారుసార్లు దండయాత్ర చేసి, ఆఖరికి డిల్లీ సింహాసనాన్ని కైవసం చేసుకున్నాడు. మొగలుల సామ్రాజ్యస్థాపన చేసిన తరువాత, యూరోపియన్లు భారతదేశానికి వచ్చారు. ఆవిధముగా భారతీయులు అనేక శతాబ్దాలపాటు విదేశీ పరిపాలనకు బలి అయ్యారు. మన దేశ సంపద అంతా కొల్లగొట్టబడి, సంపన్నమయిన భారత దేశం నిరుపేద దేశంగా ఇతర దేశాల ముంగిళ్ళలో చేతులు చాపి నిలబడే దుస్థితి ఏర్పడింది. మన నాయకుల ధర్మాన 1947 లో మన దేశానికి స్వాతంత్రం వచ్చింది. స్వాతంత్రానంతరం ఎన్నోవిధాలుగా భారతదేశము అభివృద్ధి చెందింది. భారతీయ మేధావులు, అమెరికాలో స్థిరపడి, ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. అమెరికాలో ఉన్న పెద్ద కంపెనీలలో భారతీయులే అధిపతులు. అమెరికాలో వున్న ఐ.బి.ఎం., మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థలు వాటి వస్తూత్పాదక ఎదుగుదలకు, వస్తూత్పత్తుల అమ్మకాలకీ భారత దేశం మీద ఆధార పడుతున్నారు.

**ప్రస్తుతం మనదేశం లో వున్న అవకాశాలు**

డెబ్బై ఎనభయ్యవ దశకాల్లోనే వున్న పరిమితమయిన అవకాశాలతో, స్థానికమయిన వ్యక్తులు , వసతులతోనే కొంత అభివృద్ధిని సాధించగాలిగాం. ఇప్పుడు ప్రభుత్వ దృక్పధంలో కూడా మార్పులు వస్తున్నాయి. గ్రామాల్ని అభివృద్ధి చేయడం, సమాజ సేవని చట్టబద్ధం చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో కూడా పట్టణాల్లో లభించే సౌకర్యాలు ఉండాలన్న, భారత భూత పూర్వ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలామ్ గారు కన్నకల “పుర” చట్టరూపంలో సాకారమయింది. ఆగస్టు 2013 లో భారత ప్రభుత్వం కంపెనీ చట్టంలో విప్లవాత్మకమయిన మార్పు తెచ్చింది. ఏభయ్ లక్షల కన్న ఎక్కువ లాభం పొందిన సంస్థలన్నీ తమ లాభంలో రెండు శాతం (2%) సామాజిక అభివృద్ధి కార్యక్రమాల మీద ఖర్చు పెట్టాలని చట్టంలో మార్పులు తేవడం జరిగింది. ఈ మధ్యకాలంలో భారతీయ సమాజం వున్నతవర్గాల్లో, విద్యాధికుల్లో ముఖ్యంగా యువకుల్లో తాము సాధిస్తున్న అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందటం లేదన్న వ్యగ్రత బయల్దేరుతోంది. ఫలితంగా వచ్చిన ఆలోచనే “సోషల్ క్రౌడ్ ఫండింగ్” అంటే “సామాజిక అభివృద్ధి కోసం పౌరనిధి” అని చెప్పుకోవచ్చు. ఒక గ్రామంలో మంచినీటి వ్యవస్థ కోసం ఒక పధకం ఆ ఊరివాళ్ళు ఆలోచనచేసుకుని, దేశంలో, విదేశాల్లో వున్నవారినుండి బ్యాంకుల ద్వారా విరాళాల రూపంలో నిధిని ఏర్పాటు చేసుకుని ఆ పధకాన్ని సాకారం చేసుకోవడమన్నమాట. ఇలాంటి పరిస్తితుల్లో మనం అందరం కలిసి ఎంతయినా సాధించవచ్చు. విద్యాధికులు,

యువకులు అయిన స్థానికులతో కలిసి విదేశాల్లో వున్న మన లాంటి వారు కలిసి పనిచేస్తే ఎప్పటికైన భారతదేశానికి పూర్వపు ఔన్నత్యము వస్తుందని నా నమ్మకం.

అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మనదేశంలో సరయిన వ్యవస్థలు లేవు. సమాజ సేవ చెయ్యాలని ధ్యేయం వున్న యువకులకి సరయిన మార్గదర్శనం లేదు. భారత దేశ రాజకీయ వ్యవస్థ ఆ మార్గదర్శనం చేసే నాయకుల్ని తయారు చేసే పరిస్థితి లేదు. ఈ నేపధ్యంలో "పుర" వంటి పధకాలకు కేటాయించబడ్డ నిధులు , కంపెనీలు ఖర్చు పెట్టవలసిన ఛారిటీ ఫండ్స్ , "సోషల్ క్రౌడ్ ఫండింగ్" కి వచ్చే విరాళాలు పక్క దారి పట్టి , మోసగాళ్ళ చేతిలో పడే ప్రమాదముంది. మనందరం కలలు కనేది భారత దేశము బాగుపడాలి అని. భారతదేశము బాగుపడాలి అన్న ధ్యేయంతో పలు సంస్థలు పనిచేస్తున్నాయి. భారతదేశానికి డబ్బు పంపించేవారు, భారతదేశములో సేవాకార్యక్రమాలను చేసేవారు, భారతదేశము బాగుపడాలని కోరుకునేవారు ఎందరో ఉన్నారు. అయితే భారతదేశములో సమస్యలు చాలా ఉన్నాయి. వాటి పరిష్కారానికి మన ముందున్నవి "బీదరిక నిర్మూలన" , "ఉద్యోగ భద్రత", "అందరికీ ఇళ్ళు", "ఇంటింటా ఆరోగ్యము" , "ప్రతి ఇంటిలో మరుగు దొడ్లు" వంటి స్వల్పకాలిక లక్ష్యాలు. వీటితో పాటు "అందరికీ ప్రజాస్వామ్యం మీద అవగాహన", "అందరికీ ఉపాధి కలిగించగల ఆర్ధిక వ్యవస్థ" , "కుల, మత రహితంగా అందరికీ సమన అవకాశాల కల్పన" వంటి దీర్ఘ కాలిక లక్ష్యాలు. వీటి సాకారానికి విదేశాల్లో , ముఖ్యం గా అమెరికాలో వున్న వారి సహకారం, సమిష్టి ఆలోచన ముఖ్యం. అన్నిటికన్నా ఉత్తమైనది 'ఆలోచనలను పంచుకోవటమే' అని నానమ్మకము.

**విన్నపము**

అమెరికాలో ఉన్నమీరందరూ, 'భారతదేశము ఇలా ఉండాలి' అని కోరుకుని ఉంటారు. ఈ-మెయిలు ద్వారా మీ అభిప్రాయాలను నాకు చెప్పమని ప్రార్ధన. మనందరం ఒక ఫోన్ కాన్ఫరెన్స్ కాల్ లోనో , వెబ్ కాన్ఫరెన్స్-లోనో మన భావాల్ని పంచు కోవచ్చు. దయచేసి తెలియచేస్తారు కదూ!

నా ఈమెయిలు gsn.glp@gmail.com.

**Refernces:**

1. http://www.cgdev.org/initiative/understanding-india
2. India's Turn: Understanding the Economic Transformation [Paperback] Arvind Subramanian (Author). Oxford University Press, USA; December 13, 2009.
3. Diaspora, Development, and Democracy: The Domestic Impact of International Migration from India. Devesh Kapur, Princeton University Press. Published 2010.
4. Center for the Advanced study of India (CASI), University of Pennsylvania.6. http://casi.sas.upenn.edu/upiasi/publications.
5. University of Pennsylvania Institute for the Advanced Study of India (New Delhi)- UPIASI. https://casi.sas.upenn.edu/upiasi/welcome/
6. India: Achievements and Challenges in Reducing Poverty. web.worldbank.org
7. India - Employment and Unemployment: NSS 68th round :July 2011- June 2012. National Sample Survey Office NSSO. Govt. of India - Ministry of Statistics & Programme Implementation.
8. Reinventing India: Liberalization, Hindu Nationalism and Popular Democracy. Stuart Corbridge and John Harriss. Blackwell Publishers, Oxofrd, UK. July 10, 2003.
9. Price of one cup of coffee. http://www.cafecoffeeday.com/
10. "Pura" Department of rural development, Govt of India. http://rural.nic.in/sites/pura.asp
11. Social crowd funding ; Indian Perspective http://yourstory.com/2013/11/crowdfunding-indian-perspective/

## శ్రీ రామ రాజ్యం

డా. వై. వి. రమణ , గుంటూరు (ఇండియా)

"రవణ మామా! కాఫీ. అర్జంట్!" అంటూ హడావుడిగా వచ్చాడు సుబ్బు. నిన్న "ఫ్రాయిడ్ కష్టాలు" అంటూ ఫ్రాయిడ్ గూర్చి సుబ్బు చేసిన ఎనాలిసిస్ కి నా బుర్ర తిరిగిపోయింది. అందుకే ఇవ్వాళ సుబ్బు కంట ఏ పుస్తకం పడకుండా ముందే జాగ్రత్తలు తీసుకున్నా! టీవీలో బాపు తీసిన 'శ్రీరామరాజ్యం' కమర్షియల్ వస్తుంది. టీవీ చూస్తూ "ఈ బాపుకి ఎంత ఓపిక!

మన చిన్నప్పట్నించి అరిగిపోయిన రికార్డులా రామాయణాన్ని తీస్తూనే ఉన్నాడు గదా!" అంటూ ఆశ్చర్యపడిపోయాడు సుబ్బు. చచ్చాం! ఇవ్వాళ వీడి కన్ను బాపు మీద పడిందన్న మాట!"సుబ్బు! నేను బాపు అభిమానిని. ఇక్కడ నీ పిచ్చి వాగుడు కుదరదు." స్థిరంగా అన్నాను."నువ్వు బాపు అభి మానివా? వెరీ గుడ్. అయితే నీకు చెప్పాల్సింది చాలా ఉంది." ఉత్సాహంగా అన్నాడు సుబ్బు. గతుక్కుమన్నాను. వీడి దగ్గర అనవసరంగా బయటపడ్డాను. నిన్న ఫ్రాయిడ్ గూర్చి కారు కూతలు కూశాడు. ఇవ్వాళ బాపు గూర్చి ఏ చెత్తవాగుడు వాగుతాడో! ఇంతలో వేడిగా కాఫీ వచ్చింది. కాఫీ సిప్ చేస్తూ చెప్పసాగాడు సుబ్బు. "రవణ మావా! నాకు మన తెలుగు సినిమా దర్శకులని చూస్తుంటే హోటల్లో అట్టుమాస్టర్లు గుర్తొస్తారు. ఈ 'మాస్టర్' అనే గౌరవసంబోధన స్కూల్లో పాఠాలు చెప్పే పంతు ళ్ళకే కాదు. డాన్సులు నేర్పేవాడికీ, హోటల్లో వంట చేసేవాడికీ కూడా ఉంటుంది." తెలుగు సినీ దర్శకులకీ వంటోళ్ళకీ లింకేమి టోయ్?" అడిగాను.

"అదే చెబుతున్నా. ఆనందభవన్లో ముత్తు నలభయ్యేళ్ళ నుండి అట్టుమాస్టర్. పొట్టిగా, బక్కగా ఎండిపోయిన చుట్టలాగా ఉంటాడు. మనిషి నల్లగా నిగనిగలాడుతూ కాలిన పెనంలా ఉంటాడు. దించిన తల ఎత్తకుండా దీక్షగా బుల్లిగిన్నెలో పిండి తీసు కుని పల్చగా, గుండ్రంగా అట్లు పోస్తూనే ఉంటాడు." అన్నాడు సుబ్బు. "ఓ అతనా! ఎప్పుడూ కనబడుతూనే ఉంటాడుగా." అన్నాను. "అవునతనే. ముత్తు అట్లకాడతో స్టీలు మగ్గులోంచి నూనె అట్టు మీదకి జల్లటం ఎంతో కళాత్మకంగా ఉంటుంది! పిండిచెయ్యిని నీళ్ళబొచ్చెలో ముంచి ... కొన్నిట్లో బంగాళదుంప మసాలా, కొన్నిట్లో ఉల్లిపాయలు గుప్పిటతో ఎంతో పొందికగా పెడ తాడు. మళ్ళీ నూనెని అట్లకాడతో ఇంకోరౌండ్ జల్లి, అట్టుని లాఘ వంగా చుట్టి పక్కనున్న పెద్ద సత్తుప్లేట్ మీద పెట్టి, అట్లకాడతో టకటకమంటూ శబ్దం చేస్తాడు. ఆ శబ్దానికి అర్థం 'అట్టు రెడీ!' అని సర్వర్ కి తెలియజేయ్యటం. ఈ కార్యాన్ని ముత్తు అలవోకగా చేసేస్తాడు." అన్నాడు సుబ్బు.

"అబ్బా సుబ్బు! సుత్తికొడుతున్నావ్." విసుక్కున్నాను. "వస్తున్నా! వస్తున్నా! అట్లు పోయ్యటంలో అసమాన ప్రతిభాశీలి అయిన ముత్తుకి ఇడ్లీలు వెయ్యటం రాదు! పొద్దస్తమానం అట్లు పోస్తూ, పక్కనే ఉండే ఇడ్లీమాస్టర్ తో కబుర్లాడుతుంటాడు. కానీ ముత్తుకి ఇడ్లీ గూర్చి ఏమీతెలీదు."ఆశ్చర్యంగా ఉందే!" "ఇందులో ఆశ్చర్యమేముంది? నువ్వు మాత్రం ముత్తు సోదరుడివి కాదా? ఎప్పుడూ 'మానసిక వైద్యం' అనే అట్లు మాత్రమే పోస్తున్నావు కదా! ముత్తుకి ఇడ్లీల గూర్చి తెలీదు. నీకు జ్వరాలు, దగ్గుల గూర్చి తెలీదు."

"ఓ! నువ్వా రూట్లో వచ్చావా!" నవ్వుతూ అన్నాను. "ముత్తు సోదరులు తెలుగు సినిమారంగంలో కూడా ఉన్నారు. విఠలాచార్య ఒకేరకమైన సినిమాలు పదివేలు తీశాడు. అన్ని సినిమాల్లో అవే గుర్రాలు, అవే కత్తులు, అవే చొక్కాలు! పులులు, పిల్లులు, కప్పలు రెగ్యులర్ ఆర్టిస్టులు. కథ చుట్టేయ్యటానికి దొరి కితే రామారావు, దొరక్కపోతే కాంతారావు. ఆయన జానపద సినిమాలు అనే 'అట్లు' పోసీ పోసీ కీర్తిశేషుడయ్యాడు." అన్నాడు సుబ్బు. "సుబ్బు! మనం ఒక్క విఠలాచార్య సినిమాకూడా వదల్లే దుగదూ!" సంతోషంగా అన్నాను. "కె.ఎస్.ఆర్.దాస్ అనే దర్శకు డు 'డిష్షుం డిష్షుం' సినిమాలు వెయ్యి తీశాడు. దొరికితే కృష్ణ, దొరక్కపొతే విజయ లలిత! ఆయన దగ్గర ఇంకా పిండి చాలా ఉంది. అట్టు వెయ్యటానికి పెనం (నిర్మాత) లేదు. తినటానికి కస్ట మర్లు (ప్రేక్షకులు) లేరు."

"ఆయన దాదాపు ఇంగ్లీషు సినిమాలన్నీ తెలుగులో తీసేశాడుకదూ!" ఉత్సాహంగా అన్నాను. "ఇంక రాంగోపాల్ వర్మ. గాడ్ ఫాదర్ సినిమాని తిరగేసి తీశాడు. బోర్లించి తీశాడు. మడత పెట్టి తీశాడు. చితక్కొట్టి తీశాడు. పిసికిపిసికి తీసాడు. ఒకే పిండి. ఒకే అట్టు. పేర్లు మార్చి కస్టమర్లని మోసం చేస్తుంటాడు." "ఇవ్వా ళ నీ పెసరట్టులో ఏదో కలిసింది." నవ్వుతూ అన్నాను."బాపు రమణలు 'రామాయణం దోశలు' బహు బాగా పోస్తారు. రమణ తగుపాళ్ళలో పిండిరుబ్బి బాపుచేతికి అందిస్తాడు. ఇంక బాపు ఆపిండితో మన ముత్తులాగా రెచ్చిపోతాడు." "బాపు దోశలన్నీ నాకిష్టం." సంతోషంగా అన్నాను. "తెలుగు ప్రేక్షకులకి కూడా ఇష్టమేలే! రుచి కుదరకపోయినా, అట్టు మాడిపోయినా బాపు హోటల్ ఎప్పుడో మూతపడేది. ఒకసారి ముత్తుని 'అట్టు కొంచెం పెద్దదిగా, స్పెషల్ గా వెయ్యి ముత్తు' అనడిగా. పళ్లన్నీ బయట

పెట్టి నవ్వి 'సుబ్బు బాబు! అట్టా సైజ్ మార్చాలంటే కుదరదు. చెయ్యి వణుకుద్ది. వాటంకుదరదు.' అన్నాడు.""నిజంగా!" ఆశ్చర్యపోయాను. "అవును. మలయాళం దర్శకుడు అరవిందన్ ఆంధ్రా అడవుల్లో చెంచుదొరలతో 'కాంచనసీత' అనే సినిమా కొత్తదనంతో వెరైటీగా తీశాడు. కొత్తరకంగా ఆలోచించాడని విమర్శకులు కూడా మెచ్చుకున్నారు. కానీ బాపురమణలు ముత్తుకి సోదరులు. వారికి కొత్తఐడియాలు రావు. మహాఅయితే కూసింత గ్రాఫిక్స్ అద్దుతారు." అన్నాడు సుబ్బు. "సుబ్బు! బాపు రమణలు చాలా గౌరవనీయులు." చికాగ్గా అన్నాను. "కాదని నేనలేదే! దోశలన్నీ ఒకటే. అట్లే (తినే అట్లు కాదు) వృత్తులన్నీ ఒక్కటే. నీ వైద్యవృత్తి, క్షురకవృత్తి కన్నా గొప్పదేమీకాదు. కానీ మనం కొన్నివృత్తులకి లేని గొప్పదనాన్ని ఆపాదిస్తాం. అలాగే విఠలాచార్య, కె.ఎస్.ఆర్.దాస్, వర్మ, బాపురమణలు ఒకేగొడుగు క్రిందకొస్తారు. కానీ మనం దేవుడి సినిమాలు తీసేవాళ్ళనే గొప్పవారంటాం. ఇక్కడ మతవిశ్వాసాలు, దైవభక్తి కూడా ప్లే చేస్తాయి." అన్నాడు సుబ్బు. "నీ బోడి ఎనాలిసిస్ బానే ఉందిగానీ.. రాత్రికి 'శ్రీరామరాజ్యం' వెళ్దాం! రాకూడదూ?" హుషారుగా అడిగాను.

"ముందు ఆనంద భవన్లో ఓ అట్టు తినీ ..." నసుగుతూ ఒప్పుకున్నాడు సుబ్బు.



తెలుగు జ్యోతి ప్రకటనదారులను ప్రోత్సహించండి ! ఆర్థిక పరిపుష్టి కి సహకరించండి !!


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

## ఉషస్సుల ఉగాది

మనోహర భోగా

ఆకురాలే శిశిరం పోయి చిగురులు వేసి
మొగ్గలు తొడిగే చైత్రారంభం
ఉగాది ఉషోదయంలో
పక్షుల కిలకిల రావాలు
ఎటూ చూసినా పచ్చని ప్రకృతి
కలకలలాడుతూ
మళ్ళీ మరో వత్సరానికి ఆరంభం
పలకటమే ఉగాది.
నెలలు నిండిన ప్రకృతితల్లి ప్రసవించిన

కాలమనే బిడ్డకి జవసత్వాలని నింపి
ఆనందపడటమే ఉగాది వేడుక
ఉగాది మన తల్లికి మనం చేసే వేడుక.
ఉషస్సుల ఉగాదికి స్వాగతం,సుస్వాగతం
లేత పచ్చని కొమ్మల చిగురులు
చిగురుల మాటున మామిడి పిందెలు
పిందెల నడుమన చిట్టి చిలకలు
గుబాళించిన తెల్లని వేప పువ్వు
ఇంటి ముంగిట పిల్లల పరుగులు

పచ్చని తోరణాల
గడపల పంచాంగ శ్రవణాలు
షడ్రుచుల ఉగాది పండుగంటే
ఏ తెలుగు వాడికి ఇష్టం ఉండదు?
దేశభాషలలో తెలుగు లెస్స,
తెలుగు పండుగలలో ఉగాది మేలుమేలు
ఇంత సోయగాలు నింపుకున్న ఉగాదికి
ఎటుచూసినా పచ్చదనం!!!
ఉగాది రావాలి - మళ్ళీ మళ్ళీ


## Back To School

Sarayu Cheemalapati (3rd Grade) Newton, PA

Back to school is here
I love the way of learning together
I have lots of fun in the school
I play and run.
Math, language and reading
Money, time and spelling,

My excellent brain of learning
Is making me this rhyming
Students of different ages
Teachers of different subjects,
Classes of different cultural,
Lessons of different topics.


All this make my back to school fun
I wish to use this to play and learn.
A great time in my school of fun,
Learning, playing
Enjoying on a day of Sun











ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Vamsi Koppuravuri**
**1 Newburgh Drive, Edison, NJ - 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

**************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time